

అనుదినం జనస్వరం
నవతెలంగాణ

1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
ఆదివారం 2 ఏప్రిల్ 2023

ఈనెల 4 నుండి సదరం స్లాట్ బుకింగ్ ప్రారంభం

నవతెలంగాణ-సుబేదారి

సదరమ్ క్యాంపుల స్లాట్ బుకింగ్ ఈ నెల 4న ప్రారంభం అవుతాయని హనుమకొండ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఆకవరం శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. హనుమకొండ జిల్లాలోని దివ్యాంగులకు సంబంధించిన సదరం క్యాంపులు ఈ నెల18 నుంచిఅన్ని కేటగిరీలకు నిర్వహించడానికి ఎంజీఎం, ఆర్ఈహెచ్ అధికారులు షెడ్యులు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ షెడ్యులుకు మీ సేవా కేంద్రంలో దివ్యాంగులు స్లాట్ బుక్ చేసుకోవడానికి ఈ నెల 4న ఉదయం 11:00 గంటలకు ఆర్థోపెడిక్, అంధత్వం, మానసిక, వినికిడి లోపము గల వారికి మీ సేవా నందు స్లాట్స్ అందుబాటులో ఉంటాయన్నారు. సదరం శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు విషయాన్ని గమనించి ఏప్రిల్ మాసం సదరం క్యాంపులను సద్వినియోగ పరుచుకోవాలని డీఆర్‌డీవో తెలిపారు.

రెండవ విడత గొర్రెల పంపిణీకి కట్టుదిట్టమైన చర్యలు

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



నవతెలంగాణ-సుబేదారి

గ్రామాలలో సంపదపెంచే దిశగా సీఎం కేసీఆర్ ప్రారంభించిన గొర్రెల పంపి ణీ పథకం రెండవ విడత కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి మంత్రి తలసాని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిలు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి రెండవ విడత గొర్రెల పంపిణీ, కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, పట్టణ ప్రాంతాలలో రెండుపడక గదుల నిర్మాణం, ప్రభుత్వ జీవో నెం.58, 59, 76, 118ల ప్రకారం చేయవలసిన క్రమబద్దీకరణ, పోడుభూములపై జిల్లా కలెక్ట ర్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లోసమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గొల్లకురుమలకు, యాదవులకు 75శాతం సబ్సీ డితో గొర్రెల యూనిట్‌పంపిణీ చేయాలని నిర్ణయించిన సీఎం కేసీఆర్ 2017 సంవత్సరంలో గొర్రెల పంపిణీ పథకం ప్రారంభించారని, రాష్ట్ర వ్యాప్తంగా 7.31 లక్షల మంది లబ్దిదారులను ఎంపిక చేసి 50 శాతం మొదటి దశలో పంపిణీ పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం రెండవ విడత గొర్రెల పంపిణీ కిం ద పెండింగ్‌లో ఉన్న 3.38 లక్షల మందిగొర్రెల యూనిట్ల పంపిణీ జరుగు తుం దన్నారు. గొర్రెల యూనిట్ వ్యయాన్ని ప్రభుత్వం 1.25 లక్షల నుంచి రూ.1.75 లక్షలకు పెంచిందని, 25శాతం అంటే రూ.43,750లు లబ్దిదారుడి వాటా, మిగి లిన రూ.1,31,250లు ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేస్తుందని, జిల్లాలో ఉన్న లబ్దిదారులతో అవగాహన సమావేశాలు నిర్వహించి లబ్దిదారుల నుండి వాటా సేకరించాలని మంత్రి తెలిపారు. ప్రతిజిల్లాలో గొర్రెల కొనుగోలుకు సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, కలెక్టర్‌ల ఆధ్వర్యంలో పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష

అనంతరం కంటి వెలుగు అంశం పై రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ రాష్ట్రవ్యాప్తంగా47 రోజుల్లో 97 లక్షలమంది ప్రజలకు కంటిపరీక్షలు నిర్వహించి 15.65 లక్షల రీడింగ్ కళ్ళద్దాలను పంపిణీ చేశామని, 12.18 లక్షల ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఆర్డర్‌చేయగా, జిల్లాలకు 7.4లక్షల పైగా ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు చేరాయని సీఎస్ తెలిపారు. జిల్లాలకు చేరిన ప్రిస్క్రి ప్షన్ కళ్లద్దాలు త్వరితగతిన లబ్దిదారులకు వారి ఇంటి వద్ద అందించే విధంగా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎస్ సూచించారు. కంటి వెలుగు శిబిరాల నాణ్యత నిరంతరం పరిశీలించాలని, జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా పర్యటించాలన్నారు. మహిళా దినోత్స వం సందర్భంగా ప్రారంభించిన ఆరోగ్య మ హిళ కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 22 వేల 333 మహిళ లు పరీక్షలు నిర్వహించి 1132 మంది తదుపరి చికిత్స కో సం రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఇంటి పట్టాల పంపిణీ కోసం సేకరించి ఖాళీగా ఉన్న భూముల వివరాలను నూ తనంగా రూపొందించిన పోర్టల్ లో నమోదు చేయా లని, ఈ పోర్టల్‌లో నూతన ఎంట్రీ లు, ఎడిట్, కన్ఫర్మేషన్ విభాగాలు ఉన్నాయని, ఎంఆర్ఓలు నమోదు చేసిన వివరాలు ఆర్డిఓ ధృవీకరించాలని, ఈ ప్రక్రియ మూడు రోజులలో పూర్తి చేయాలని తెలిపారు.

భూముల క్రమబద్దీకరణ అంశానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్య 58, 59, 76, 118 లకు సంబంధించి పురోగతిపై సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వు 58 సంబంధించి పెండింగ్ పట్టాల పంపిణీ వారం రోజులో పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వం ఉత్తర్వు సంఖ్య 58,59 కింద దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించాయని, కటాఫ్ తేదీ 2020 జూన్ 02 వరకు పొడగించి ఏప్రిల్ 30 వరకు దరఖాస్తుల స్వీకరణ గడువు ఉందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59 లో తిరస్కరణకు గురైన దరఖాస్తులు మరోసారి రివ్యూ చేసుకోని నూతన నిబంధనల ప్రకారం అర్హత సాధించే వారికి సమాచారం అందించాలని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల కేటాయింపులో మంచి పురోగతి ఉందని సీఎస్ అభినందించారు. ఏప్రిల్ 15 నాటికి లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ నమోదు పూర్తి చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లా లో ఆరోగ్య మహిళా శిబిరాల్లో ప్రతి మంగళవారం స్క్రీన్ టెస్టులు, కాన్సర్, ఇతర సంబంధిత టెస్టులు 150 నుండి 200 మంది మహిళలకు స్క్రీనింగ్ నిర్వహిస్తామని అన్నారు. డీ ఆర్ డీ ఏ,మెప్మ అధికారుల తో ఈ కార్యక్రమం ను వేగవంతం చేస్తామని అన్నారు. 2 బీహెచ్ కే రిపోర్ట్ లను ఏప్రిల్ 15 లోగా అప్లోడ్ చేస్తాము అని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో , అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, డిఆర్ఓ వాసు చంద్ర, పరకాల ఆర్డిఓ రాము, డిఎంహెచ్‌వో సాంబశివరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ కోరారు శనివారం కాకతీయ మెడికల్ కాలేజీలో ఛలో ఢిల్లీకి సంబంధించిన కరపత్రాలతో ప్రచారం చేశారు. అనంతరం సమ్మయ్య అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో రాగుల రమేష్ పాల్గొని మాట్లాడారు. కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి కార్మికులందరినీ క్రమబద్ధీకరించాలని అంతవరకూ కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు గత తొమ్మిది సంవత్సరాల క్రితం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కార్మిక సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా కార్మికులు ప్రజల మీద భారాలు వేస్తూ దేశ సంపదను ఆదాని అంబానీలకు అప్పగించాడని దుయ్యబట్టారు కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు కార్మిక కోడులను తీసుకొని వచ్చి కార్మిక హక్కులను హరించి వేశాడని తక్షణమే కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్ లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రైతులు పండించిన పంటకు మద్దతు ధరను అందించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణ ఆపాలని ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల సరుకులను ఉచితంగా ప్రజలకు అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కనీస పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని రాగుల రమేష్ డిమాండ్ చేశారు ఐదు లక్షల మందితో జరిగే చలో ఢిల్లీ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకతీయ మెడికల్ కాలేజ్ నాయకులు రామకష్ణ, నరేష్ ,గీత, రమ, లక్ష్మి, విజయ ,వరలక్ష్మి శోభారాణి లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

రంగశాయిపేట ఏరియాలో విస్తృత ప్రచారం



అఖిలభారత సంఘాల పిలుపులో భాగంగా చలో పార్లమెంటు ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం రంగసాయిపేట సీఐటీయూ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో విస్తతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం ఏరియా కార్యదర్శి గనేపాక ఓదేలు మాట్లాడుతూ ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కో-కన్వీనర్ గజ్జ చందు, మొగుళ్ల అనిల్ ,పొన్నం బాబురావు, కమిటీ సభ్యులు కందగట్ల రఘుపతి, జన్ను భరత్, సంపత్, ముకేష్ బాబు, గుర్రం వెంకటేష్, రాధిక, లావణ్య, ఈసంపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం

వరంగల్ జిల్లా డీఈఓ వాసంతి



నవతెలంగాణ-వరంగల్

పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధంచేశామనివరం గల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి అన్నారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయం లో శనివారం విలేకరుల సమావేశంలో డీఈవో మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 293 పాఠశాల నుండి 56 పరీక్ష కేంద్రాల్లో 9728 మంది రెగ్యులర్ విద్యార్థులలో బాలురు 5013, బాలికలు 4715, ప్రైవేటు అభ్యర్థులు 27 మంది హాజరుకానున్నారు. హాల్ టికెట్స్, నామినేర్ రూల్స్ సంబంధిత పాఠశాలకు పంపడం జరిగిందన్నారు.ఈనెల 3 నుండి 12 వరకు పదో తరగతి పరీక్షలు ఉంటాయని పరీక్షలకు ఉదయం 9 గంటల నుండి 12:30 గంటల వరకు పరీక్షల సమయం అని తెలిపారు. పరీక్ష కేంద్రానికి 8:15గంటలోపు రావాలని, 9:35 తరువాత అనుమతి లభించని పరీక్ష కేంద్రం చుట్టూ 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష సమయం పూర్తి అయ్యేవరకు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు ఒక్కరోజు ముందే పరీక్ష కేంద్రాన్ని ఖచ్చితంగా తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సరిపడా బ్లూపెన్, బ్లాకొపెన్, రబ్బర్, స్కేలు తీసుకొని రావాలి. ఇన్విజిలేటర్ తమకు మెయిన్ ఆన్సర్ బుక్‌కి జత పరిచి ఇచ్చిన ఓఎంఆర్ తమదే అని ధృవీకరించుకున్న తర్వాతనే పరీక్ష రాయాలి. జవాబు పత్రం రెండు వైపులా బ్లూ లేదా బ్లాక్ పెన్నుతో స్పష్టంగా ప్రశ్ననెంబర్ తెలుపుతూ సమాధానాలు రాయాలని ఎరుపు, గ్రీన్‌పెన్ను వాడ కూడదనిసూచించారు.

ఆకతాయిలను ఆటకట్టించిన పోలీసులు

నవతెలంగాణ-హనుమకొండ



హనుమకొండ లోని జూపార్క్ ఏరియాలో అమ్మాయిలు, మహి ళల పట్ల ఆకతాయిల ఇబ్బందులు పేడుతున్నారు. అనే విషయాన్ని తెలుసుకున్న వరంగల్ షీటీం బృందం నేటి సాయంత్రం సమయంలో రెక్కీ నిర్వహించి మంది ఆకతాయిలను పట్టుకొని తమదైన శైలిలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఇదే విషయంపై రెక్కీ నిర్వహించి ఆకతాయిలకు పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చిన షీటీం బృందాన్ని అభినందించారు. సిఐ సంజీవరావు మా ట్లాడుతూ మహిళలకు రక్షణ కొరకు షీటీం బృందం పనిచేస్తుందని ఎలాంటి సమయాల్లో అయినా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎవరైనా వాట్సాప్, ఇంస్టాగ్రామ్, ఫేసుబుక్, సామజిక మధ్యమాలలో గాని ఎలాంటి పరంగా అయినా మహిళల గౌరవానికి భంగం కలిగించే ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకొని మహిళకు న్యాయం జరిగేలాగా చూస్తూ మహిళలపై ఎలాంటి సంఘటనలు జరిగిన షీ టీంని సంప్రదించాలని కోరారు.ఏమైనా సమాచారం ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయగలరు 8712685257 8712685142 8712685270. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కుమారస్వామి,విద్యాసాగర్,స్వాతి,అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వేణుగోపాల్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ వీరేందర్,బిచ్య నాయక్ కానిస్టేబుల్స్ వంశీకష్ణ, మహిళా కానిస్టేబుల్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

దర్జాగా ఎస్సారెస్పీ కెనాల్ కబ్జా

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కెనాల్ కబ్జా జరుగుతున్నా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఎస్సారెస్పీ కెనాల్‌కాల్వ స్థలాలను ఎక్కడికక్కడ కబ్జా చేస్తూ అక్రమ నిర్మాణాలు చేసి సొంతానికి ఉపయోగించుకుంటున్నా కాల్వస్థలాలను పరిశీలించే అధికారి లేకపోవడం విడ్డూరం అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని వచ్చిన కథనాలకు స్పందించిన అధికారులు అక్రమ నిర్మాణాలు చేపట్టొద్దని నోటీసులు అందించినప్పటికీ అదే వ్యక్తులు తిరిగి పునర్నిర్మాణం, కొత్త భవనాలు నిర్మించడానికి పునాదులుతీసి ఎస్సారెస్పీ కెనాల్ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది. అధికారుల దష్టికి తీసుకొచ్చిన చూసి చూడనట్లు వదిలేయడం చర్చనీయాంశంగా మారింది. ఎస్సారెస్పీ కెనాల్ జాగల అక్రమాల వెనుక పెద్ద నాయకుల ప్రమేయం ఉందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించాలి

సీపీఎం నాయకులు మంద సంపత్



నవతెలంగాణ-హన్మకొండ

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించాలని సీపీఎం హన్మకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం అదాలత్ అమరవీరులస్థూపం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కా ర్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 ఏళ్లలో పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుదన్నారు. ఇప్పటికే నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌ధరలు పెంచిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఔషాదాలు పై 12 శాతం, రవాణా టోల్స్‌పై 5 శాతం, డిజిటల్ లావాదేవీలపై 1.1 శాతం పన్ను భారం మోపిందన్నారు. అనారోగ్య పాలైతే ఆరోగ్యం కోసం వాడే జ్వరం ,బీపీ ,చర్మ వ్యాధులు, ఎనీమియా, పెన్ కిల్లర్, అంటీబయాటిక్స్ తదితర 800 రకాలకు పైగా ఉపయోగించే ఔషధాల ధరలను పెంచడం సరికాదన్నారు. అన్ని రకాల వాహనాలు టోల్ ప్లాజా ద్వారా వెళుతూ వస్తున్న సమయంలో టోల్ పన్ను పెంచడం, అలాగే డిజిటల్ చెల్లింపులపైన పన్నులు పెంచడం దుర్మార్గమని వెంటనే ఈ పనులను విరమింప చేసుకోవాలని ఒక ప్రకటనలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ భారాలు సరిపోవు అన్నట్లు ఏప్రిల్ 1 తేదీ నుండి ప్రజలు అనారోగ్యాల పాలైతే ఆరోగ్యంగా ఉండడం కోసం వాడుకునే ఔషధాల (మందులు) పైన 12 శాతం పన్నులు అలాగే రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతో సహా కాంట్రాక్టరు రాబట్టుకోవడానికి టోల్ పన్నులను వసూలు చేస్తున్నారు టోలు చార్జీలు 5శాతం పెంచడం యూపీఐ ద్వారా ఫోన్ పే గూగుల్ పే ఒక రోజుకు 2000 రూపాయల ట్రాన్సాక్షన్ మించితే 1.1 శాతం పన్నులు వేయడం పేద,మధ్యతరగతి ప్రజలపై అడ్డగోలుగా భారాలు మోపడం అన్యా యం అన్నారు. ప్రజలు ఈ భారాల నుండి విముక్తి జరగాలంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంను వచ్చేఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్,ఎన్నాం వెంకటేశ్వర్లు, కంచర్ల కుమరస్వామి, పల్లకొండ శ్రీకాంత్, మనోహర్, రమేష్, రాజు, చందర్, శ్వేతా, సుకర్ణ, రాణి, మురళి, చామంతి, రాంభి, విజయ్, భారతి, తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలకు పకడ్బంధీగా ఏర్పాట్లు

ఐదు నిమిషాలు ఆలస్యమైతే అనుమతించేది లేదు

జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండి.అబ్దుల్ హై



నవతెలంగాణ-హన్మకొండ

పదవ తరగతి పరీక్షలు రేపటి నుండి ప్రారంభం కాబోతున్నాయి ఏటా 11 పేపర్లు 11రోజులు రాయాల్సి ఉండగా ఈసారిఏడు పేపర్లు ఆరురోజులు మాత్రమే ఉంటాయని ఈసారి 100శాతం సిలబస్‌తో పరీక్షలు జరుగుతాయని పరీక్షలకు జిల్లాలో పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేశామని హన్మకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎండి.అబ్దుల్‌హై పేర్కొన్నారు. ఐదు నిమిషాలు ఆలస్యమైతే పరీక్ష హాల్లోకి అనుమతించబోమని అలాగేపరీక్షా సమయం అయ్యేంతవరకు విద్యార్థులు పరీక్ష హాల్లోనే ఉండాలని సూచించారు. రేపటినుండి జరిగే పరీక్ష నేపథ్యంలో పరీక్ష ఏర్పాట్ల గురించి డిఈవోతో 'నవ తెలంగాణ'తో ముచ్చటించారు.

నవతెలంగాణ : జిల్లావ్యాప్తంగా ఎన్ని పరీక్ష కేంద్రాలు ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ఎంత మంది సిబ్బందిని నియమించారు ?

డీఈవో : జిల్లావ్యాప్తంగా 11,738 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని వీరి కోసం 69 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని మాస్‌కాపీయింగ్ జరగకుండా 4ఫ్లైయింగ్, 30 సిట్టింగ్స్ స్క్వాడ్ బృందాలు, చీఫ్ సూపరింటెండెంట్లు 67 , డిపార్ట్‌మెంట్ అధికారులు 68, ఇన్విజిలేటర్లు 69 మందిని నియమించాము.

నవతెలంగాణ : పరీక్షా కేంద్రాలకు అన్ని వసతులు కల్పించారా?

డీఈవో : 68 కేంద్రాల్లో పూర్తిస్థాయి ఫర్నిచర్ లైటింగ్ నీటి వసతి కల్పించామని అలాగే ప్రతి సెంటర్లో మెడికల్ డిపార్ట్మెంట్ వారిచే ఉచిత మందులతో పాటు ఒక ఏఎన్ఎం ను కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

నవతెలంగాణ : పరీక్షలు ఎన్ని రోజులు జరుగుతాయి ? వాటి సమయాలు ?

డీఈవో : మొత్తము ఏడు పేపర్లు ఆరు రోజులు ఉంటాయని ఈనెల 3 నుండి 13వరకు ఉదయం 9:30 నుండి 12:30 పరీక్షలు జరుగుతాయని, జనరల్ సైన్స్ మాత్రం ఉదయం 9:30 నుండి 12 50 వరకు జరుగుతుంది.

నవతెలంగాణ : విద్యార్థులకు మీరు ఇచ్చే సలహాలు ? పరీక్షల సమాచారం కోసం ఎవరిని సంప్రదించాలి ?

డీఈవో : విద్యార్థులు సూచించిన సమయానికి 15 నిమిషాల ముందే పరీక్ష హాల్‌కు చేరుకోవాలి. విద్యార్థులు ఎలాంటి పుకార్లు నమ్మవద్దు. విద్యార్థులకు తల్లిదండ్రులకు ఏమైనా సందేహాలు ఇబ్బందులు ఉంటే 7995087621, 9848510359, 70132 19251, ఈసెల్ నెంబర్లతో సంప్రదించాలని కోరారు. విద్యార్థులతో పాటు ఇన్విజిలేటర్లు, పోలీస్ సిబ్బంది, సిఎస్‌డిఓ, సిట్టింగ్ స్క్వాడ్‌లతోపా టు ఎవరూ కూడా పరీక్ష హాల్లోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు.

పరీక్షా కేంద్రాల్లో సిబ్బంది ఎలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై విద్యాహక్కు చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని విద్యార్థులు మాస్ కాపీయింగ్ పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయండి

మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

భద్రకాళి బండ్ పోతానానగర్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు.భద్రకాళి బండ్ ఫ్రంట్ సైడ్ ప్రోమేడ్ ఫోర్ షోర్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను శనివారం క్షేత్రస్థాయిలోపర్యటించి పనుల పురోగతి పరిశీలించారు. గ్రానైట్ ఫ్లోరింగ్, ప్రధాన ముఖద్వారం, శిల్ప సుందరికరణ, మార్గం తదితర పనులను పరిశీలించి గడువులోగా పూర్తి చేయాన్నారు. రామన్నపేట, సమీప ప్రాంతాలు భవిష్యత్తులో వరద నీటితో ముంపునకు గురి కాకుండా ప్రస్తుతం ఉన్న పోతన మురుగుకాలువకు సమాంతరంగా మరొక డ్రైన్ నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోతన విజ్ఞానపీఠం వద్ద డ్రైన్ వెడల్పు తక్కువగా ఉన్నందున వరద నీటి ప్రవాహం సాఫీగా జరుగుటకు వెడల్పు చేయుటకు ఇంజినీరింగ్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ ఆంజనేయులు, బల్దియా ఈఈ రాజయ్య, ఇరిగేషన్ రిటైర్డ్ ఈఎన్‌సి విజయ్ ప్రకాష్,స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి, ఇరిగేషన్ డిఈలు హర్షవర్ధన్, మధుసూ దన్, బల్దియా డిఈ రవికుమార్, ఏఈ కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో మోడీ ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో బీజేపీ ప్రభుత్వం, ప్రధాన మంత్రి మోడీ విఫలమయ్యారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం ప్రజా పోరు యాత్రలో భాగంగా బావుపేట, దండేపల్లి, సూరారం, ఎల్కతుర్తి ,గోపాల్పూర్ గ్రామాల్లో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పునర్విభజనలో భాగంగా ఇచ్చిన హామీలన్నీ మోడీ తుంగలో తొక్కారని ఎద్దేవ చేశారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాలేశ్వరం జాతీయ హెూదా ,ఇచ్చిన హామీలన్నీ ఏవి అమలు కాలేదన్నారు. అదేవిధంగా రూ.60లు ఉన్న పెట్రోల్ ధర రూ.110లకు, రూ.50లకు ఉన్న డీజిల్ రూ.100లకు, రూ.450లు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరరూ.1200లకు పెంచిన ఘనత మోడీకి దక్కుందన్నారు. అదేవిధంగా పెట్రోల్ డీజిల్ ధరల పెంపువల్ల నిత్యవసర వస్తువుల ధరలు కూడా పెరిగి, సామాన్య ప్రజానీకానికి తీరనినష్టం వాటిల్లుతుందన్నారు.బిజెపి ప్రభుత్వ వైఫల్యాలపై, వామపక్ష పార్టీలు, ఇంకా లౌకిక పార్టీలను కలుపుకొని ఇంటింటికి వెళ్లి ప్రజలను చైతన్యపరిచేందుకే, ఈ ప్రజా పోరు యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మోడీ గద్దె దిగేంతవరకు వాపక్ష పార్టీల ప్రజాపోరు యాత్ర ఆగబోదన్నారు. అదేవిధంగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు దక్కేంతవరకు , జరుగుతుందన్నారు. గిరిజనులకు పోడు భూముల పట్టాలిచ్చేంత వరకు ఉద్యమం ఆగదన్నారు. అనంతరం మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి కర్రే బిక్షపతి, మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, సహాయ కార్యదర్శి వెంకటరమణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్రి లక్ష్మణ్, నాయకులు, జ్యోతి, మనోహర్, ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

కేయూ బంద్ విజయవంతం : ఏబీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి





విద్యార్థి నాయకుల మీదపెట్టినఅక్రమకేసులను ఎత్తివేయాలని అక్రమ అరెస్టులతో ఉద్య మాలను ఆపలేరని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులపైన యూనివర్సిటీ వీసీ రిజిస్ట్రార్ అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ కాకతీయ యూనివర్సిటీలో ఏబీఎస్ఎఫ్ నాయకులు శనివారం యూనివర్సిటీ బంద్‌కు పిలుపునిచ్చారు కాకతీయయూనివర్సిటీలో ఉన్న అన్ని డిపార్ట్మెంట్స్ బంద్ చేసి విద్యార్థులతో ర్యాలీగా వీసీఆఫీస్ ముట్టడికి వెళ్తున్న ఏబీఎస్ఎఫ్ నాయకులను పోలీస్‌లు అడ్డుకొని అరెస్ట్ చేయడం జరిగింది అనంతరం ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేపర్ లీకేజ్ చేసి నిరుద్యోగులకు అన్యాయం చేయడాన్ని నిరాశిస్తూ శాంతియూతంగా నిరసన కార్యక్రమం చేసిన విద్యార్థి నాయకుల మీద పోలీస్‌లు లాఠీచార్జ్ చేయగా విద్యార్థి నాయకులు వీసీ ఆఫీస్ దగ్గర ఆందోళన చేయడంతో వీసీ రిజిస్ట్రార్ కక్ష పూరితంగా ప్రభుత్వంతో కుమ్మక్కై విద్యార్థి నాయకుల మీద 8సెక్షన్ల కింద కేసులు పెట్టివ్వడం సిగ్గు చేటని మంద నరేష్ అన్నారు చదువు కునే విద్యార్థి నాయకుల మీద కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడం మానుకొని విద్యార్థి నాయకుల మీద పెట్టిన అక్రమకేసులు వెనక్కి తీసుకోవాలని అన్నారు లేకపోతే యూనివర్సిటీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామన్నారు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి నిరుద్యోగులకు రాష్ట్రంలో పూర్తిగా అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో మా విద్యార్థి నిరుద్యోగుల సత్తా ఏంటో తెలియజేస్తాం ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు మచ్చ పవన్ కళ్యాణ్, పంగిడిపల్లి పవన్‌గౌడ్, మధుగౌడ్, హెచ్.భరత్ , వినయ్, సాయి, ప్రదీప్, వెంకటేష్, కిరణ్, ప్రవళిక, ప్రసన్న, నవ్య, కళ్యాణ్, కీర్తి తదితరులు పాల్గొన్నారు

బాలాజీ శివనారాయణ మిఠాయిఘర్‌కి జరిమాన



'నవతెలంగాణ' ఎఫెక్ట్

నవతెలంగాణ-మట్టెవాడ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మిఠాయి దుకాణంలో పాడైపోయిన కేకులు, మిఠాయి పదార్థాలు, పాడైపోయిన పండ్ల నుండి రసాలుతీసి అమ్ముతూ వినియోగదారులను దోచుకుంటున్న దుకాణం యజమానిపై బల్దియా అధికారులు కొరడా ఝులిపించారు. మరెవరైనా నాసిరకం కాలం చెల్లిన ఆహార పదార్థాలు వినియోగదారులకు అంటకట్టితే భారీమొత్తంలో జరిమానా విధిస్తామనే సందేశాన్ని గ్రేటర్ నగరంలోని దుకాణం దారులకు హెచ్చరించారు. కేఎంసీ ఎదురుగా ఉన్న బాలాజీ శివ నారాయణ మిఠాయి ఘర్ దుకాణంలో కొత్త వాడకు చెందిన వినియోగదారులు పుట్టినరోజు కోసం కూల్ కేక్‌ను కొనుగోలు చేసి ఇంటికి తీసుకవెళ్లి కట్ చేయగా లోపల ఫంగస్‌పట్టి కుళ్లిపోయి కంపు కొడుతున్న కేకు కనిపించడంతో అవక్కైన వినియోగదారుడు తిరిగి షాపువద్దకు వెళ్లి కేకు పరిస్థితిపై యజమానిని ప్రశ్నించగ మేము ఇవే అమ్ముతాం ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని, కేసులుపెట్టుకోమని దబాయించారు. దీనిపై వినియోగదారుడు బల్దియా జవన్, శానిటేషన్ సిబ్బందికి చెప్పినప్పటికీ వారు స్పందించక పోవడంతో 'నవ తెలంగాణ'ను వినియోగదారులు ఆశ్రయించారు. వినియోగదారులతో కలిసి వెళ్లి 'నవతెలంగాణ' ప్రశ్నించగా అదే మొండి సమాధానం షాపు యజమాని నుండి వచ్చింది. దీంతో మిఠాయి దుకాణంలో అమ్ముతున్న ఆహారపదార్థాలని ఫోటోలు తీసి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ మెడికల్ అధికారి జ్ఞానేశ్వర్ మొబైల్ వాట్సప్ నంబర్ కి మెసేజ్ ద్వారా తెలియజేయడం జరిగింది. ఆ మెసేజ్ పలు గ్రూపుల్లోచక్కర్లు కొట్టడంతో వెంటనే స్పందించిన సీఎమ్ఓ మున్సిపల్ సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సంపత్ రెడ్డి, సానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య , జవాన్లను మిఠాయి దుకాణం వద్దకు పంపించగా, బల్దియ సిబ్బంది వచ్చి దుకాణంలో తనిఖీలు చేయగా కాలం చెల్లి పాడైపోయిన వస్తువులు, పాడైన ఆహార పదార్థాలు అమ్ముతున్న విషయం నిజమేనని తేలడంతో రూ.10వేల జరిమానాను విధించారు. మళ్లీ ఇటువంటి తప్పు పునరావత్తం అవుతే చర్యలు కఠినంగా ఉం టాయని హెచ్చరించారు.

పాడైపోయిన ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాడైపోయిన, కాలంచెల్లిన ఆహార పదార్థాలు అమ్మితే చర్యలు కఠినంగా ఉంటాయని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ హెల్త్ ఆఫీసర్ జ్ఞానేశ్వర్ దుకాణందారులకు హెచ్చరించారు. గ్రేటర్ వరంగల్ నగరంలో హెూటల్లు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తామని, నవ తెలంగాణకు వివరణ ఇచ్చారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం 2 ఏప్రిల్ 2023







అవార్డు గ్రహీతకు జెడ్పీ చైర్మన్ సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్



ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపిక హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి కేటీఆం చేతుల మీదుగా అవార్డు అందుకున్న పలిమెల మండలం ముకునూరు సర్పంచ్ ఆలం సత్యనారాయణను మంథని నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ సన్మానించారు. మంథని పట్టణంలోని రాజగహాలోశనివారం ముకునూరు సర్పంచ్ సత్యనారాయణ జెడ్పీ చైర్మన్ గారిని కలువగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్ రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని లక్ష్మీనగర్‌కు చెందిన కారుపాకల కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఖర్చుల పాలయింది. ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా శనివారం మంజూరైన రూ.34 వేల చెక్కును మండల ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య బాధితురాలుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెంద్రయ్య, ప్రభాకర్,రాజు,మదు,నర్సింగరావు,రాజా సమ్మయ్య, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధే 'ప్రెస్ అకాడమీ' లక్ష్యం

- 42 కోట్ల నిధులతో పాత్రికేయుల సంక్షేమానికి ప్రెస్ అకాడమీ కృషి
- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందించేందుకు కృషి చేస్తా
- ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జర్నలిస్టుల సంక్షేమం, నైపుణ్య అభివద్దే లక్ష్యంగా ప్రెస్ అకాడమీ పనిచేస్తుందని రాష్ట్ర అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు.శనివారం సింగరేణి ఇల్లందు క్లబ్ హౌస్ లో జిల్లాలోని పాత్రికేయులకు ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ జక్కుల శ్రీహర్షిని తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ పాత్రికేయులు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పనిచేస్తున్నారని, గ్రామాలలో జరుగుతున్న అంశాలను సైతం బయటకు తీసుకువచ్చి ప్రజల శ్రేయస్సు కోసం నిస్వార్థంగా కషి చేస్తున్నారని ఆయన తెలిపారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా దాదాపు 32 వేలకు పైగా అక్రిడియేటర్ జర్నలిస్టులు ఉన్నారని, మండల స్థాయి నుంచి ప్రభుత్వం జర్నలిస్టులను గుర్తించి అక్రిడేషన్లు జారీ చేసిందని తెలిపారు. పాత్రికేయులు మండల స్థాయి సమస్యలు ప్రజల ఆశలు ఆశయాలు, అక్కడ జరుగుతున్న అభివద్ధి అంశాలు ప్రజలకు జరుగుతున్న అన్యాయం అక్రమాలు సంబంధిత సంపూర్ణ వివరాలు తెలియజేస్తూ వార్తలు రాయాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 వేల మంది పాత్రికేయులు జీతాలు లేకుండా పనిచేస్తున్నారని, ప్రస్తుతం పోటీ ప్రపంచంతో పోటీపడుతూ వార్తలు సేకరించాల్సి ఉంటుందని, జర్నలిస్టులకు ఉపయోగపడే విధంగా వారి నైపుణ్యాలు అభివద్ధి చేసేందుకు ప్రెస్ అకాడమీ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని, ఉమ్మడి జిల్లాల పరిధిలో శిక్షణ తరగతులు ముగించామని, ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రెండు రోజులపాటు నిష్ణాతులైన ప్రతినిధులచే శిక్షణ అందించడం జరుగుతుందని దీన్ని పాత్రికేయులు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జర్నలిస్టుల సంక్షేమం కోసం మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రెస్ అకాడమీ ఏర్పాటుచేసి 42 కోట్ల నిధులు కేటాయించిందని, రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రెస్ అకాడమీ ద్వారా దాదాపు 500 పైగా మరణించిన



జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం కింద ప్రతి కుటుంబానికి 2.5 లక్షలు అందించామని, కరుణ సమయంలో 4000 మంది జర్నలిస్టులకు దాదాపు ఏడు కోట్ల ఆర్థిక సహాయం చేశామని ఆయన తెలిపారు. జర్నలిస్టులు నైతికతతో ఉండాలని ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని, ప్రస్తుత సమయంలో అధికంగా మిస్ ఇన్ఫర్మేషన్ తప్పుడు వార్తలు అధికమవుతున్నాయని, దీని నివారణకు జర్నలిస్టులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇప్పటికే అనేక జిల్లాలో స్థానిక నాయకులతో సమయం చేసుకుని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఎంపిక చేసి పంపిణీ చేశామని, అదేవిధంగా భూపాలపల్లి లో ఎమ్మెల్యే గారితో సమావేశం చేసుకుంటూ అర్హులైన వారికి ఇంటి స్థలాలు అందేలా సమన్వయంతో జర్నలిస్టులు కషి చేయాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలను ప్రభావితం చేసే విధంగా వార్తలు రాసి రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పాత్రికేయులు పోషించారని ఆయన అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగా ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అనంతరం గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నాయకత్వంలో జర్నలిస్టులకు ప్రత్యేక దష్టి సారిస్తున్నారని అన్నారు. మీడియా మిత్రులు ఉద్యమ సమయంలో పత్రికల్లో రాయడం వేరు,ప్రభుత్వాల మీద ప్రభావితం అయ్యే విధంగా రాయడం వేరని అందరిని సమదష్టితో చూస్తూ వార్తలు రాయాలని ఆయన కోరారు.

భారత దేశంతో పాటు చాలా దేశాలకు స్వతంత్రం వచ్చినప్పటికీ భారత దేశ



ప్రజాస్వామ్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగం లో ఉన్న స్వేచ్ఛ మరియే ఇతర దేశాల్లో లేదని, ఆ స్వేచ్ఛను కొందరు మీడియా మిత్రులు దుర్వినియోగం చేసుకుంటు పత్రిక విలువలను తుంగలో తొక్కుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ప్రతిపక్ష పార్టీల నేతలు కానీ,అధికార పార్టీ నేతలు కానీ చెప్పే ప్రతి వాక్యాన్ని అలాగే రాయడం పట్ల పలుమార్లు మనోభావాలు దెబ్బతింటున్నాయన్న విషయాన్ని ఈ శిక్షణ ద్వారా తెలియజేయాలని, అలాంటి పదాలు వాడకుండా ఉండాలని ఆయన సూచించారు. భూపాలపల్లి జిల్లా మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని మాట్లాడుతూ ఎమ్మెల్యేలుగా గెలిచిన అనంతరం పాటించాల్సిన విధివిధానాలపై శిక్షణ అందిస్తారని, అదేవిధంగా జర్నలిస్టుల పాత్ర, వాస్తవాలు ప్రజలకు తెలియజేసేందుకు చేయాల్సిన పనులు తదితర అంశాల పై ప్రెస్ అకాడమీ ద్వారా అందిస్తున్న నైపుణ్య అభివద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ ఓ.ఎస్డీ రహేమాన్, మేనేజర్ వెంకటేశం జర్నలిస్టు నాయకులు మారుతి సాగర్, విష్ణువర్ధన్ రెడ్డి, బి.ఆర్.లెనిన్, వెంకన్న, రాజనారాయణ, వి.వెంకటరమణ, వంశీ క్రిష్ణ, శ్యామ్ అధ్యాపకులు ,సీనియర్ జర్నలిస్టులు శ్రీ చిల్ల మల్లేశం, శ్రీ బుచ్చన్న మున్సిపాల్ చైర్మన్ శ్రీమతి సెగ్గం వెంకట రాణి సిద్ధూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ,వైస్ చైర్మన్ కల్లెపు శోభ రఘుపతిరావు, మున్సిపాల్ చైర్మన్ శ్రీమతి సెగ్గం వెంకట రాణి,కాటారం సొసైటీ చైర్మన్ చల్ల నారాయణ , జిల్లా మీడియా ప్రతినిధులు, పాల్గొన్నారు.



ప్రజలకు మెరుగైన సేవలందించాలి : ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి

పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితులకు చట్టపరంగా మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో భూపాలపల్లి సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏ. రామ్‌నర్సింహరెడ్డి, ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలని, బాధితులకు అందుబాటులో ఉంటూ ప్రజలతో మమేకమై పనిచేస్తూ ప్రజల మన్ననలను పొంది, పోలీసు శాఖ ప్రతిష్ఠ పెంచాలని అన్నారు. స్నేహపూర్వక పోలీసింగ్ తో ప్రజలకు చేరువ కావాలని ఎస్పీ సూచించారు.

విద్యార్థులు కష్టంతో కాదు ఇష్టంతో చదవాలి

మండల విద్యాశాఖ అధికారి సురేందర్

నవతెలంగాణ-గణపురం

విద్యార్థిని విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని మండల విద్యాశాఖ అధికారి సురేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబే ద్కర్ యువజన సంఘం మండల అద్యక్షులు శనిగరపు రాజేందర్. అద్వర్యములో పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి టాపర్లుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భరతకుమార్. ఉపాధ్యాయులు కుమారస్వామి. షాకీరా బేగం. రాంబాబు.రమేష్. శ్రీనివాస అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చిలువేరు ఉదయకర్. దూడపాక దుర్గయ్య. శ్రీనివాస్. మరాటి శ్రీకాంత్. కోడెపాక రాజ్‌కుమార్. పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ - కాటారం

మండలంలోని తహాశీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీ హర్షినీ రాకేష్ , ఎంపీపీ పంతకాని సమ్మయ్య హాజరయ్యారు. 11 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ జివాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకానీ సమ్మయ్య, ఎంపిటిసి తోట జనార్ధన్, ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గాలి సడవలి, మహిళ అధ్యక్షురాలు ఏలుబాక సుజాత, పట్టణ అధ్యక్షుడు ఉప్పు సంతోష్, సోషల్ మీడియా ఇంఛార్జి వంగల రాజేంద్ర చారి, మార్కెట్ డైరెక్టర్ కొండగొర్ల వెంకట స్వామి, యూత్ సీనియర్ నాయకులు నరివెద్ధి శ్రీనివాస్ పాల్గొన్నారు.



పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ ప్రశ్నలకు జవాబు చెప్పలేకే మోదీ కుట్ర

- భారత్ జోడో యాత్రలో ఆదరణ చూసి ఓర్వలేని ప్రధాని మోదీ..
- గండ్ర వెంకటరమణారెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఏం తక్కువ చేసింది ?
- తినడానికి తిండి లేదా..? ఉండడానికి ఇల్లు లేదా ?
- వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచేది సత్తన్నే..
- విలేకరుల సమావేశంలో భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య.

నవతెలంగాణ-భూపాలపల్లి

పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ ప్రశ్నలకు జవాబు చెప్పలేకే మోదీ కుట్రపూరితంగా అనర్హత వేటు వేశారని భద్రాచలం ఎమ్మెల్యే భూపాలపల్లి నియోజకవర్గ ప్రెస్ మీట్ ఇంచార్జి పోదెం వీరయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి భద్రాచలం ఎమ్మెల్యే, భూపాలపల్లి పోదెం వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాహుల్ గాంధీపై లోక్ సభ అనర్హత వేటు దుర్మార్గమని అన్నారు. కోర్టు అప్పీలుకు 30 రోజుల సమయం కూడా ఇచ్చినప్పటికీ, అనర్హత వేటు వేయడం ఏంటని ప్రశ్నించారు.రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రలో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపారని, వాటిని ప్రధాని మోదీ జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి తనకు కాంగ్రెస్ పార్టీ ఏం తక్కువ చేసిందని పార్టీ మారాడని ప్రశ్నించారు.

తనకు తినడానికి తిండి లేదా..? ఉండడానికి ఇళ్లు లేదా..? అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో భూపాలపల్లిలో భారీ మెజారిటీతో గెలిచేది మన గండ్ర సత్తన్నే అని ఎమ్మెల్యే పోదెం వీరయ్య అన్నారు. గండ్ర సత్తన్న అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తి అని, నిత్యం ప్రజల్లోనే ఉంటూ, భూపాలపల్లి ప్రజలకు సేవ చేస్తున్నారని కితాబు ఇచ్చారు.అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..అదానీ షెల్ కంపెనీలకు రూ.20వేల కోట్లు ఎవరికి చెల్లించారో మోదీ వివరణ ఇవ్వాలని అన్నారు. ఏప్రిల్ 16, 2019న బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ రాహుల్ గాంధీపై కేసు పెట్టారని, అప్పుడు పూర్ణేష్ కేసును పరిశీలించిన అప్పటి సూరత్ కోర్ట్ అతనిపై మొట్టికాయలు వేయడంతో పూర్ణేశ్ సూరత్ చీఫ్



జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ కొనసాగనివ్వకుండా గుజరాత్ హైకోర్ట్ నుండి స్టే తెచ్చుకున్నారు.

ఫిబ్రవరి 7, 2023న రాహుల్ గాంధీ లోక్‌సభలో అదానీ, మోదీ మధ్య సంబంధాన్ని తీవ్రస్వరంతో ప్రశ్నించారన్నారు. అందులో ముఖ్యంగా సూరత్ చీఫ్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి బదిలీ అయి, కొత్త జడ్జీ నియమితులైన తరువాత రాహుల్ గాంధీపై ఫిర్యాదు చేసిన వ్యక్తే హైకోర్టుకు వెళ్ళి విచారణపై స్టే వెకెట్ చేయించుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ లోక్‌సభలో అదానీ, మోదీ మధ్య సంబంధాన్ని తీవ్రస్వరంతో ప్రశ్నించిన తర్వాత పూర్ణేశ్ మోదీ తిరిగి రంగప్రవేశం చేశారు. ఆగమేఘాల మీద గుజరాత్ హైకోర్టులోని తన స్టే అభ్యర్థనను ఫిబ్రవరి 16న ఉపసంహరించుకున్నారని, హైకోర్టులో స్టే ఉపసంహరించుకున్న 11 రోజులలోనే అనగా, ఫిబ్రవరి 27న కోర్టులో విచారణలు తిరిగి ప్రారంభమయ్యాయని, విచారణ ప్రారంభమైన 25 రోజులలో అనగా మార్చి 23న కోర్టు రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించి, రెండేళ్ళ జైలు శిక్ష విధించిందని పేర్కొన్నారు. దేశంలో మోదీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, దోపిడీని నివారించి ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పని చేయాలని కోరారు.

ఈ సమావేశంలో టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావత్ దేవన్, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ దూడపాక శంకర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దండు రమేష్, పోరిక సమ్మయ్య, వెంపటి భువన సుందర్, ఉడుత మహేందర్, పిప్పాల రాజేందర్, బుర్ర కొమురయ్య, అంబాల శ్రీను, కంచర్ల సదానందం, భట్టు కరుణాకర్, లింగమల్ల శారద, మహేష్ రెడ్డి, పొనగంటి శ్రీనివాస్, అప్పాల శ్రీనివాస్ యాదవ్, తోట రంజిత్, హాఫీజ్, నగునూరి రజినీ కాంత్, కిషోర్ రెడ్డి, గురిజాల రవి, బుర్ర రజినీకాంత్, పోల్సాని కరుణాకర్, బౌతు రాజేశ్, సతీష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

రాహుల్‌పై అనర్హత వేటు వేయడం సబబు కాదు :

నరసయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు

నవతెలంగాణ-రేగొండ

కాంగ్రెస్ పార్టీ నాయకుడు భారతదేశ కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ పై లోకసభ అనర్హత వేటు వేయడం సబబు కాదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సుమారు 4000 కిలోమీటర్లు భారత్ జూడో పాదయాత్ర చేసిన సందర్భాన్ని ప్రజలు ఆదరిస్తే అది చూసి ఓర్వలేని ఈ మోదీ ప్రభుత్వం ఈరోజు మా రాహుల్ గాంధీ పైన కుట్రపూరితమైన కేసులను ఇరికించి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం కుట్రపూరితమైన చర్యని ఈ రాజకీయ కక్ష సాధింపు చర్య అని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆదరణను ప్రజలు అభిమానించే నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నాడని ఆలోచనతో ఓర్వలేని ఈ నీచమైన బిజెపి ప్రభుత్వం దిగజారుడు రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రానున్న రోజుల్లో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన ఆశ భావ వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు గమనిస్తున్నారు దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రంలో రాజకీయాలు రాజకీయ విలువలను మంట కలుపుతున్న ఈ పాలించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రజలకు ప్రజాస్వామ్యానికి క్షమాపణ చెప్పవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు రవీందర్ రేగొండ మండల ఉపసర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు గండి తిరుపతి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎం డి అస్లం పాషా రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షులు బొజ్జెపల్లి చంద్రమౌళి ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

సీసీలు, ఏపీఎం సహకరించాలి

- ఐకెపి కార్యాలయంలో విఓఏల ఆందోళన

నవతెలంగాణ-మల్హర్ రావు

సిసిలు, ఐకెపి ఏపీఎం తమకు సహకరించాలంటూ మండల సమైక్య విఓఏ 26 మంది శనివారం మండలంలోని కొయ్యూర్ ఐకెపి కార్యాలయంలో నిరసన, ఆందోళన కార్యక్రమాలు చెప్పట్టారు.సిసిలు, ఏపీఎం గౌస్,గౌస్, విఓఎల ఐక్యతా వర్ధిల్లాలంటూ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సంఘము అధ్యక్షురాలు అక్కల ప్రమిలా తోపాటు పలువురు మాట్లాడారు ప్రభుత్వం తమకిచ్చిన మాటకు కట్టుబడి సమస్యలను పరిష్కరించి,డిమాండ్లను అమలు చేయాలని మార్చి 21 నుంచి విధులను బహిష్కరించి సమ్మె చేపట్టినట్లుగా తెలిపారు. ఈ క్రమంలో మండలంలో ఉన్న ఐదుగురు సిసిలు, ఎపిఎం తాము చేసే పనులు చేయడమే కాక తమకు సమ్మెలో సహకరించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సిసిలు, ఎంపీఎం తాము చేసే పనులు నిలిపివేయాలని కార్యాలయంలో బైఠాయించారు. దీంతో సిసిలు, ఎపి ఎం దిగొచ్చి తాము విఓఏ లకు సంబంధించిన విధులు చేపట్టామని, సమ్మెను సహకరిస్తామని హామీ ఇవ్వడంతో విఏఓలు ఆందోళన విరమించారు.



ప్రశ్నించే గొంతులను నొక్కుతున్న బీజేపీ ప్రభుత్వం

- ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రశ్నించే గొంతుకను బీజేపీ ప్రభుత్వం నొక్కుతోందని మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు ఆరోపించారు. జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పై అనర్హత వేటుకు నిరసనగా మండల కేంద్రమైన తాడిచెర్లలో నిరసన చేపట్టి మాట్లాడారు మోడీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల కుప్పగా మార్చి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టిందన్నారు.నేడు పోర్టులు, ఎయిర్ పోర్టులు, దేశ సహజ వనరులను బిజెపి అదానీకి కట్టబెడుతుందన్నారు.ఆదానీ ముసుగులో బీజేపీ దేశాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తుందని రాహుల్ అప్పుడే చెప్పారన్నారు. హిండెన్ బర్గ్ నివేదికతో మోదీ, ఆదానీ బండారం బయటపడిందని భయం పట్టుకుందన్నారు.మోదీ, అమిత్ షా లు డొల్ల కంపెనీలతో ఆదానీ కంపెనీలు పెట్టుబడులు పెట్టారని, దీనిపై ఈడీ విచారణ చేయాలని ఫిర్యాదు చేసేందుకు వెళితే రాహుల్ ను అడ్డుకున్నారని గుర్తు చేశారు. పార్లమెంటులో అక్రమాలపై చర్చించాలని పట్టుబడితే రాహుల్ పై రాజకీయ కక్షతో అనర్హత వేటు వేశారన్నారు.ఆదానీ ఇంజన్‌కు రిపేరు వచ్చిందని ప్రధానికి భయం పట్టుకుందన్నారు. పప్పు అని అవహేళన చేసిన బీజేపీకి రాహుల్ నిప్పు అని తెలుసుకున్నారని... అందుకే



రాజకీయ కక్షతో రాహుల్ అడ్డు తొలగించుకోవాలనుకున్నారని ఆదానిపై నిలదీసినందుకే ఆదరబాదరాగా రాహుల్ పై అనర్హత వేటు వేశారన్నారు.కాంగ్రెస్ పునాదులతోనే ఈ దేశానికి ప్రపంచంలో గుర్తింపు వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు,నాయకులు కేశారపు చెంద్రయ్య, నర్సింగరావు,ఆకుల శ్రీనివాస్,మేనం సతీష్,పుప్పాల రాజు,ఇందారపు ప్రభాకర్, బూడిద రాజా సమ్మయ్య,మాచర్ల మదు, బిర్నేని దుర్గాప్రసాద్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రశ్నపత్రం లీక్ చేయడం అమానుషం

నవతెలంగాణ-గణపురం

గ్రూప్ వన్ పరీక్ష పత్రం లీక్ చేయడం అమానుషమని సామాజిక న్యాయవేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అనుశెట్టి భానుచందర్ అన్నారు శనివారం మండల కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక భూపాలపల్లి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక న్యాయ వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అనిశెట్టి భానుచందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రూప్ ప్రశ్న పత్రం అంగట్లో సరుకుల అమ్మడం బాధాకరమన్నారు దీనికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు ఏప్రిల్ 5 సామాజిక న్యాయ వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందన్నారు. పరీక్ష రాసిన అభ్యర్థులకు న్యాయం జరగాలంటే ప్రభుత్వంపై ఎలాంటి పోరాటం చేయాలో సూచించే సామాజిక న్యాయ వేదిక అన్నారు గ్రూప్ వన్ అభ్యర్థుల గ్రూప్ తరుపున పోరాటానికి సిద్ధం కావాలన్నారు ఈ కార్యక్రమంలో కోడిపుంజుల స్వామి, రాజుకుమార్ రాజేష్ శ్రీకాంత్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల హనుమత్ సువర్చలా కల్యాణోత్సవ ఆహ్వానం కరపత్రాలను మండల ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు ఆవిష్కరించారు. పెద్దతూండ్లలో5న చైత్ర పౌర్ణమి, 6న లోక కళ్యాణార్థం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ తిరుపతి రావు, చెంద్రయ్య, రాజు, ప్రభాకర్, నర్సింగరావు, సతీష్, శ్రీనివాస్, మదు, రాజా సమ్మయ్య, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోనిప్రముఖ పుణ్య క్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అనుబంధ ఆలయం సరస్వతి అమ్మవారి సన్నిధిలో కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం చేర్మెన్ లింగంపల్లి శ్రీనివాస్ రావు శనివారం కాళేశ్వరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థిని లకు పరీక్ష ప్యాడులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేర్మెన్ మాట్లాడుతూ సరస్వతి అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థిని విద్యార్థులు ఎస్ ఎస్ సి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మహేష్ , సర్పంచ్ వెన్నపు రెడ్డి వసంత మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, ధర్మకర్తలు భాను ప్రకాష్ సిద్ధాంతి, కలికోట దేవేందర్ అడప సమ్మయ్య కామెడీ రామ్ రెడ్డి కుంభం పద్మ , ప్రశాంత్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ ఉమామహేశ్వర్ అర్చకులు నాగేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు..

దళిత శక్తి ప్రోగ్రాం కరపత్రం విడుదల


నవతెలంగాణ-భూపాలపల్లి

దళిత శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో భూపాలపల్లి పెయింటర్స్ అసోసియేషన్స్ కమిటీ సభ్యులచే పదివేల కి.మీ.స్వరాజ్య పాదయాత్ర కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దోమటి రవీందర్, హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ని 3 కోట్ల మంది బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజల స్వరాజ్య స్థాపనకై.. దళిత శక్తి ప్రోగ్రామ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్. విశారదన్ మహారాజ్ , 30 మంది బంద సభ్యులతో పాదయాత్ర చేస్తున్నారు. ఈ పాదయాత్ర 2022 మార్చి నెలలో 15 తేదీన మాన్యవర కన్షిరాం గారి జయంతిని గుర్తుచేస్తూ నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి పట్టణం నుండి లక్ష మందితో 10 వేల కి.మీ."స్వరాజ్య పాదయాత్ర" ప్రారంభించుకుని.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల,300 మండలాలు 5000 గ్రామాల మీదుగా కాలినడక చేస్తూ 2023 ఏప్రిల్ నెలలో 10 లక్షల మందితో హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ చేసి పాదయాత్ర ముగుస్తుందని వారు తెలిపారు అందుకని బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు అనంతరం స్వరాజ్య పాదయాత్ర కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పెయింటర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజమోగిలి , ఉపాధ్యక్షులు రఘు, రమేష్ ,ఎస్.కె పాషా ,ప్రధాన కార్యదర్శి విజయ్, కోశాధికారి సంపత్, గుండ్ల ఓంకార్, ప్రమోద్ పాల్గొన్నారు.



కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు : ఎస్ఐ

నవతెలంగాణ-గణపురం



కష్టపడి చదివితే ఉజ్జల భవిష్యత్తు ఉంటుందని గణపురం ఎస్ ఐ మ్యాక అబినవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినిలకు ప్యాడ్ లు పెన్నులు పరీక్ష సామాగ్రిని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో పరీక్షా విధానంలో ప్రభుత్వ మార్పులు చేసిందని అందుకు అనుగుణంగా విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఇలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు విజయలక్ష్మి, శోభారాణి, రాజ్యలక్ష్మి, చంద్రకళ సుమలత, రమ్యకృష్ణ పాల్గొన్నారు.

సామూహిక శ్రీ మంతాలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని రంగాపురం అంగన్వాడీకేంద్రంలో మహిళ శిశు మాసోత్సవ (పోషణ) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు సాముహిక శ్రీమంతాలు, ఆరు నెలల నిండిన పాపకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చిరు ధాన్యాలు ప్రాముఖ్యత గురించి సూపర్వైజర్ దుర్గ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దుర్గ, ఎంపిటిసి పార్వతి, సర్పంచ్ బి.రాములు, గర్భిణీ స్త్రీల రవళి, తల్లులు, అంగన్వాడీ టీచర్లు జయమ్మ, ధనలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం



నవతెలంగాణ-దంతాలపల్లి

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంలోని అమ్మ ఒడి అనాథ ఆశ్రమంలో మారిపెల్లి గోపి, స్వాతి దంపతుల కుమారుడు రావన్ నంద పుట్టిన రోజు సందర్భంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సేవా కార్యక్రమాలలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సాయినాథ్, చరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు తినండి - రోగనిరోధక శక్తి పెంచుకోండి



నవతెలంగాణ-గోవిందరావుపేట

చిరుధాన్యాలు తినండి రోగ నిరోధక శక్తిని పెంచుకోండి అని ఐసిడిఎస్ పసరా సెక్టార్ సూపర్వైజర్ కళావతి అన్నారు. శనివారం మండలంలోని పసర సెక్టార్ ముద్దుల గూడెం ఏడబ్బ్యాసిలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ చిరుధాన్యాలు తినడం ద్వారా రక్త హీనత పోయి సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని బివి, షుగర్ లెవెల్‌లు పూర్తి స్థాయి నియంత్రణలో ఉంటాయన్నారు. అధికంగా పోషకవిలువలతో కూడిన పీచు పదార్థాలతో కలిగిన చిరుధాన్యాలను ప్రతి ఒక్కరు తప్పకుండా తీసుకోవాలన్నారు. అనంతరం చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరిస్తూ నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సెంటర్లో పిల్లల పెరుగుదలను సరిచూసుకొని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రావణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదర్‌లాల్,వార్డు సభ్యురాలు రేణుక, ఏడబ్బ్యాటి సునీత, ఏఎన్ఎం, ఆశాలు, ఆయాలు స్వప్న, మానస, మమత పాల్గొన్నారు.

కురుమ సంఘం భవనాల నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోనినేలపోగుల, కళ్లెం గ్రామాలలో కురుమ సంఘ భవన నిర్మాణానికి శనివారం శంకుస్థాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల కురుమ సంఘం నూతన అధ్యక్షునిగా బండ చంద్రమౌళి ఎన్నికైన మండల కురుమ సంఘం అభివృద్ధి కొరకు పాటుపడుతూ స్టేషన్‌గన్పూర్ అభివృద్ధి ప్రధాత తెలంగాణరాష్ట్రమాజీ ఉప ముఖ్య మంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తన సిడిపి నిధుల నుండి మొదటి విడతగా మండలంలోని నేలపోగుల, కళ్లెం గ్రామాలకు కురుమ సంఘం నూతన భవన నిర్మాణం కొరకు గ్రామానికి 5 లక్షల చొప్పున మంజూరు ఇచ్చి ప్రోసీడింగ్ కాపీలను మండల అధ్యక్షునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండలాధ్యక్షులు బండ చంద్రమౌళి,చౌద్రపల్లి విజయభాస్కర్,నోముల ప్రభాకర్, వట్టిపల్లి సంపత్, గవ్వల మల్లేష్, దాయ బిక్షపతి, స్థానిక సర్పంచి గణపతి, ఎంపీటీసీ నర్సయ్య, కురుమ సంఘం నాయకులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ ర్యాలీని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

కార్మిక,కర్షక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ఆధ్వర్యంలో ఈ నెల ఐదున నిర్వహించే ఛలో పార్లమెంట్ ర్యాలీని జయప్రదం చేయాలనికోరుతూ శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ పురంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ ప్రజలపై పన్నుల భారం మోపుతూ కార్పొరేటర్లకు రాయితీలుస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు. కార్మిక హక్కులు కార్మిక చట్టాల రక్షణ, నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు, విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహరణ, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు, పని దినాలు 200 రోజులకు పెంచి కనీస వేతనం ఒక్క రోజుకు 600 నిర్ణయించడం, 60 ఏళ్లకు పైబడిన వారందరికీ పెన్షన్ అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలనే డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 5న లక్షలాది మందితో ఛలో పార్లమెంటు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలోఅధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుష్ప, రుజన్య, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలి

సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని, గుడిసె వాసులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కడారి నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సూడి కష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాల వల్ల రోజురోజుకు పేదరికం పెరిగిపోతుందని కార్పొరేట్ శక్తులు బలపడుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో మతం పేరిట కులం పేరిట చిచ్చు పెట్టి దోపిడీ ప్రజలకు తెలవకుండా మత రాజకీయాలు కుల రాజకీయాలు చేస్తున్నారని కమ్యూనిస్టులుగా ఈ రాజకీయాలను వ్యతిరేకించాలని, ప్రజల సమీకరించి ఐక్య ఉద్యమాలు చేయాలని పేర్కొన్నారు. గ్యాస్, పెట్రోల్ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో బంగారు తెలంగాణ ఇస్తానని పేర్కొని అప్పుల తెలంగాణగా మార్చారని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజల సమీకరించి ఉద్యమాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, బిరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తీగల ఆదిరెడ్డి, మండల కార్యదర్శి పొదిళ్ల చిట్టిబాబు, గొంది రాజేష్, అంబాల పోషకాలు, మురళి, రమేష్, రాజేశ్వరి, కవిత, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ మండల అధ్యక్షుడిగా తాడూరి శ్రీధర్ ఎన్నిక



నవతెలంగాణ-కన్నాయిగూడెం

మండలంలోని బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన తాడూరి శ్రీధర్ జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా ముదురుకోళ్ల బిక్షపతి ఎన్నికయ్యారు. అనంతరం తాడూరి శ్రీధర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడి ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కన్నాయిగూడెం మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతానని అన్నారు.

విద్యార్థులకు అభ్యసన సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని యూపీఎస్ కొత్తగూడెం స్కూల్‌లో ఎన్ఆర్ఐ డాక్టర్ గోరంట్ల వాసు బాబు కొత్తగూడెం స్కూల్ పిల్లల కోసం బోధన అభ్యసన సామాగ్రిని ఉచితంగా అందించడం జరిగింది.ఈసందర్భంగా వారికి మహబూబాబాద్ జిల్లా చైర్‌పర్సన్ అంగోత్ బిందు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం స్కూల్ హెడ్మాస్టర్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా చైర్పర్సన్ బిందు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా మేము ముందుండి నడిపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ శంకర్ నాయక్, డాక్టర్ రాజ్ కుమార్ యాదవ్, డాక్టర్ రవీందర్, ఎంపీపీ కుమారి మౌనిక, వైస్ ఎంపీపీ తాత గణేష్, సర్పంచ్ వెంకటరమణ, టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, హాలియా నాయక్, శివ నాయక్, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మంగపతిరావు ఆశయ సాధనకు కంకణబద్ధులై పని చేయాలి

వర్ధంతి సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్



నవతెలంగాణ-గార్ల

ఉన్నత వర్గంలో పుట్టి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నిస్వార్థ ప్రజా సేవకులు ఐతపు మంగపతిరావు ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. సీపీఎం సీనియర్ నాయకులు ఐతపు మంగపతిరావు 22వ వర్ధంతిని స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపతిరావు చిత్ర పటానికి కందునూరి ఈశ్వర్‌లింగం, అంబటి వీరాస్వామిల చేతుల మీదుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గార్ల, బయ్యారం, డోర్నకల్ మండలాలలో సీపీఎం పార్టీ నిర్మాణానికి, బ్రహ్మణ కుటుంబంలో పుట్టి, విద్యా వంతులైన మంగపతిరావు పేదల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారు. మంగపతిరావు సార్ అంటే ఎంతో మంది సార్‌ను చంపాలని చూసిన ఘటనలు ఉన్నాయి. కుటుంబంలో నలుగురు అన్నదమ్ములు ఉన్నారని, వారందరూ సీపీఎం పార్టీలోనే పనిచేశారు. సిద్ధాంత నిబద్ధత కలిగిన సీపీఎం పార్టీ గురించి ప్రతి కార్యకర్తకు వివరించి చెప్పారని తెలిపారు. హమాలీ కార్మికులకు ప్రతి వారం ఒకరోజు క్లాస్‌లు ఏర్పాటు చేసి రాజకీయ చైతన్యవంతం కలిగించే వారు. బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాకా సామాన్యుల జీవితాలు దుర్భరంగా ఉన్నాయని కార్మికుల హక్కులు కాల రాస్తున్నారని మండిపడ్డారు. కుల,మత భేదాలకు దూరంగా ఉంటూ అందరితో ఆప్యాయతతో ఉండే వారని చెప్పారు. పార్టీ శిక్షణతరగతులు నిర్వహించి ఎందరో పార్టీ, ప్రజా నాట్యమండలి కార్యకర్తలను తీర్చి దిద్దారని అన్నారు. ధర్నాలు, అందోళనలల సమయంలో మంగపతిరావు వెళ్లి పిలిచారంటే ప్రజలు అధిక సంఖ్యలో కదలడం మంగపతిరావు పట్ల పేదలకు ఉన్న అభిమానాన్ని తెలుపుతుందని అన్నారు. మంగపతిరావు ఆశయ సాధనకు ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా నాయకులు భూక్య హరి, సీపీఎం, వివిధ ప్రజాసంఘాల మండల నాయకులు అంబటి వీరాస్వామి, వి.వెంకటేశ్వర్లు, ఎ.సత్యవతి, ఐ.గోవింద్, సిహెచ్.ఎల్లయ్య, యం.నాగమణి, మౌనిక, బి.లోకేశ్వరావు, ఉప సర్పంచ్‌లు కె.మహేశ్వరావు, బి.ఉపేందర్ రెడ్డి, మల్లయ్య, కైబాబు, జి.వీరభద్రం, జె.సత్యం, సింగం వెంకటేశ్వర్లు, ఎస్.నాగరాజు, టి.నవీన్, బి.రాజేష్ తదితరులు ఉన్నారు.

సీపీఆర్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మారిన మానవ జీవన స్థితిగతుల నేపధ్యంలో గతంలోకంటే ఇప్పుడు గుండెపోటు మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని, ఆపద సమయంలో బాధితులను ఆదుకొని ఆకస్మిక మరణాలను అరికట్టాలంటే కార్డియో పల్మనరీ రిససిటేషన్ (సిపిఆర్) పై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎక్కువగా ఉందని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అభిప్రాయపడ్డారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిపిఆర్ పై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పర్యవేక్షకులు ఏర్పాటు చేసిన అవగాహన,శిక్షణ కార్యక్రమంలో ఆయన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక వ్యక్తి ఆకస్మత్తుగా కార్డియాక్ అరెస్ట్ అయినపుడు అతన్ని ఎలా రక్షించాలనే అంశపై శిక్షణను ఇస్తూ ప్రతీ ఆరోగ్య కార్యకర్త, ప్రతీ పౌరునికి అవగాహన కల్పింస్తుందన్నారు. సిపిఆర్‌పై ప్రజల్లో అవగాహన పెరిగినప్పుడు గుండె పోటుకు గురైన వ్యక్తులను కాపాడేందుకు అవకాశముంటుందన్నారు. మహిళల ఆరోగ్య సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వస్తున్నామని, అందులో భాగంగా వివిధ రకాలవ్యాధులకు పరీక్షలు కూడా చేస్తున్నట్లు చెప్పారు. ప్రతీ కార్యక్రమానికి రిజిస్టర్ మెయింటెన్ చేయాలని ఆదేశించారు. తెలంగాణ డయాగ్నోస్టిక్స్ హబ్ ద్వారా వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారని, అవసరమైన వారు ఆ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి వైద్య ఆరోగ్య శాఖ అధికారి రవీందర్ గౌడ్, ఉప వైద్యాధికారులు డాక్టర్ సుధీర్, డాక్టర్ అశోక్‌కుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ రాజు, డాక్టర్ కరుణాకర్ రాజు, సిపిఆర్ శిక్షకులు డాక్టర్ కమలహాసన్, డాక్టర్ రవి తేజ, డాక్టర్ కృష్ణ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు,హెల్త్ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా శిక్షణలో భాగంగా వైద్యాధికారులకు సిపిఆర్‌పై డాక్టర్ మానస, డాక్టర్ ప్రణీత ప్రయోగాత్మకంగా చేసి చూపించారు.

పది పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి : డీఈవో పాణినీ



నవతెలంగాణ-ములుగు

ఏప్రిల్ 3 నుండి 13 వరకు నిర్వహించబోతున్నటువంటి పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 21 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని వీటిలో జిల్లా మొత్తంలో 3,170మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని, పరీక్షల నిర్వహణలో 21 మంది చీఫ్ సూపరింటెండెంట్, 22 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్, 200 మంది ఇన్విజిలేటర్లు, ఒకఫ్లయింగ్ స్క్వాడ్ టీం పరీక్షల నిర్వహణలో పాల్గొంటారని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి ఎవరికీ కూడా ఎటువంటి మొబైల్ ఫోన్‌లు, ఏ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదన్నారు. పరీక్ష జరుగుతున్న సమయంలో మొదటి అరగంటలోగా పరీక్షా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ ఎస్కార్ట్‌వారి ఫోన్ ద్వారా విద్యార్థుల హాజరువివరాలను ఉన్నతాధికారులకు తెలియచేయాలనీ, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు ప్రతీరోజూప్రశ్నపత్రాల సీల్‌ఓపెన్ చేయడం, వితరణ చేయడం,జవాబుపత్రాలను సీల్ చేయడం వంటి ముఖ్యమైన పనులన్నింటిని సీసీ కెమెరాలో నమోదు అయ్యేలా పనులు చేయాలనీ, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారులు, కస్టోడియన్, జాయింట్ కస్టోడియన్‌లు పోలీస్ అధికారుల సమక్షంలో పరీక్ష జరిగే రోజుకు సంబంధించిన ప్రశ్న పత్రాల బాక్స్ సీల్ ఓపెన్ చేసి పోలీస్ ఎస్కార్ట్ సహాయంతోమాత్రమే సకాలంలో పరీక్షాకేంద్రాలకు ప్రశ్నాపత్రాలను తీసుకెళ్లాలన్నారు.పరీక్షాకేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయాలనీ, విద్యార్థులను స్క్రీనింగ్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష గదిలోకి అనుమతించాలనీ, విద్యార్థినుల స్క్రీనింగ్ కోసం మహిళా ఉపాధ్యాయుల సహాయం తీసుకోవాలనీ, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారులు ఇన్విజిలేటర్లకు పరీక్ష ప్రారంభానికి ఒకరోజు ముందుగానే సమావేశం నిర్వహించి తగిన సూచనలు చేయవలెననీ తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులు పరీక్ష పూర్తయిన అనంతరం సమాధాన పత్రాలను కెమెరా పర్యవేక్షణలో క్లాత్ బ్యాగ్‌లో సీల్ చేసి పోలీస్ ఎస్కార్ట్ సమక్షంలో పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్ చేయాలని, ఆర్టీసీ బస్సులు పరీక్షల సమయంలో విద్యార్థులకు అందుబాటులో ఉండేలా షెడ్యూల్ చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించడం జరిగిందన్నారు.

విద్యార్థులు తప్పనిసరిగా ప్రతీరోజు హల్ టికెట్ తెచ్చుకోవాలనీ, లేనియెడల పరీక్షా కేంద్రంలోకి అనుమతించే అవకాశం లేదనీ, విద్యార్థులు పరీక్షా ప్రారంభానికి ముందురోజే పరీక్షా కేంద్రాన్ని సందర్శించుకోగలరనీ సూచించారు. హాల్ టికెట్‌పై ఉన్న వివరాలను సరిచూసుకోవాలనీ, ఏమైనా పొరపాట్లు ఉంటే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌కు సమాచారం ఇచ్చి సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలన్నారు. ప్రతీరోజు ఉదయం 8.30 గంటలలోగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలనీ, పరీక్ష జరుగుతున్న సమయంలో ముందుగానే ఓఎంఆర్ షీట్ పై ఉన్న వివరాలను సరి చూసుకోవాలనీ, విద్యార్థులు మీ హాల్ టికెట్ నెంబర్‌ను ప్రశ్నా పత్రం మీద తప్ప ఎక్కడ కూడా రాయకూడదన్నరు. ప్రధాన సమాధాన పత్రం నెంబర్‌ను మీ గ్రాఫ్ పేపర్ పై, పార్ట్ బి పేపర్ పై రాయాలని, ఎండల తీవ్రత దష్ట్యా విద్యార్థులు వ్యక్తిగతంగా పారదర్శక వాటర్ బాటిల్ తెచ్చుకునే అవకాశం ఉన్నదనీ, విద్యార్థులు వ్యక్తిగతంగా ఎవరి పెన్నులు, పెన్సిళ్లు, అవసరమైన వస్తువులు వాళ్ళే తెచ్చుకోవాలనీ, వేరే వారి వస్తువులను అడిగి వాళ్ళను ఇబ్బంది పెట్టకూడదన్నారు. పైన తెలిపిన సూచనలు అన్నింటిని ఫ్లెక్సీలో పొందుపరిచి డీఈవో, ఏసిజీఈ, మండల విద్యాశాఖాధికారి ఫోన్ నెంబర్లతోగేటు ముందు ప్రదర్శించాలని తెలిపారు. ఏసిజీఈ అప్పని జయదేవ్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌లకు సూచించారు. సమాచారంనిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారి నెంబర్ 8977924554, ఏసిజీఈ జయదేవ్ నెంబర్ 9912342270 సంప్రదించాలని, కంట్రోల్ రూమ్ నెంబర్ 9010008345ని సంప్రదించాలని అన్నారు.

అంగన్వాడీలను కించపరిచే సన్నివేశాలను తొలగించాలి : సీఐటీయూ



నవతెలంగాణ-మహబూబాబాద్

'దసరా' సినిమాలో అంగన్వాడి ఉద్యోగులను గుడ్లు దొంగతనం చేసే ఉద్యోగులుగా చిత్రీకరించిన సన్నివేశాన్ని తక్షణమే తొలగించాలని, సినిమా పరిశ్రమ సెన్సార్ బోర్డును సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బెస్త సంపూర్ణ, గుగులోత్ సరోజలు డిమాండ్ చేశారు. శనివారం దసరా సినిమా నడుస్తున్న సూర్య థియేటర్ వద్ద నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా సినిమా మార్చి 30న సినిమా చిత్ర పరిశ్రమ రిలీజ్ చేసిందని ఈ సినిమాలో హీరోయిన్ పేరు వెన్నెల కాగా తన పాత్రను అంగన్వాడీ టీచర్‌గా చూపించారు అన్నారు. ఇంతవరకు బానే ఉంది కానీ ఒక సందర్భంలో సాయంత్రం సమయంలో అంగన్వాడీ టీచర్ సెంటర్ తాళం తీసి, కొంగులో కోడిగుడ్లు దొంగతనంగా తీసుకెళ్తున్నట్లు డైరెక్టర్ చూపించారు. ఇది అత్యంత దుర్మార్గం అని, చిరుద్యోగులను అవమానించడం తప్ప మరొకటి కాదన్నారు. అంగన్వాడీ టీచర్లని గుడ్లు దొంగతనం చేస్తున్న టీచర్‌గా చిత్రీకరించిన దసరా సినిమాలో సన్నివేశాన్ని సినీ చిత్ర పరిశ్రమ సెన్సార్ బోర్డు తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆలస్యంచేస్తే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్నేహ, బిందు, సుజాత, శివకుమారి, నజ్మా రజియా బేగం, స్వరూపారాణి పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణ కోసం సర్వం సిద్ధం చేసినట్లు, విద్యార్థులు ఎలాంటి మానసిక వత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 42 పరీక్షా కేంద్రాలను, అలాగే ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం మరో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు, జనగామ నియోజకవర్గంలో 16 పరీక్షా కేంద్రాలు, పాలకుర్తి నియోజకవర్గంలో 9 కేంద్రాలు, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో 17 పరీక్షా కేంద్రాలను నేర్పాటు చేసినట్లు వివరించారు. ఈనెల 3 నుండి 11వ తేదీ వరకు జరిగే పరీక్షలు ఉదయం 9.30కు ప్రారంభమై 12.30కు ముగుస్తాయని, కాంపోసిట్ కోర్సుల సమయం పార్ట్-1 ఉదయం 9.30 గంటల నుండి 11.30 వరకు, ఇందులో చివరి 30 నిమిషాలు పార్ట్-11 రాయాల్సి ఉంటుందని, అలాగే 11.30 నుండి 11.50 వరకు విద్యార్థుల నుండి పార్ట్-1 సమాధాన పత్రాలు తీసుకొని పార్ట్-11 ప్రశ్నాపత్రం ఇస్తారని, 11.50 నుండి 12.50 వరకు పార్ట్-11 పేపర్ రాయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే 10వ తేదీన జరిగే సైన్స్ పరీక్ష ఉదయం 9.30 నుండి 11.00 వరకు భౌతిక రసాయ శాస్త్ర పరీక్ష రాయాలని, అలాగే 11.20 నుండి 12.50 వరకు జీవ శాస్త్ర పరీక్ష రాయాల్సి ఉంటుందని చెప్పారు. పరీక్ష జరిగే సమయాల్లో పరీక్ష కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లు బంద్ ఉంటాయని, పరీక్షల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. ప్రతి విద్యార్థి గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసి ప్రత్యేకంగా బస్సులను నడుతుందని, పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు కేంద్రాల్లో తాగు నీటి సౌకర్యం కల్పించామని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

ప్రథమ స్థానమే లక్ష్యంగా...

జనగామ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించాలనే లక్ష్యంగా విద్యార్థిని విద్యార్థులకు నవంబర్ 14వ తేదీ నుండే ఉదయం సాయంత్రం ప్రత్యేకంగా తరగతులను నిర్వహించి విద్యార్థులకు పోషక విలువలతో కూడిన స్నాక్‌ను అందించామని చెప్పారు. అలాగే రెండు పర్యాయాలు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించినట్లు, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని, ఈ సారి జిల్లాకు ప్రథమ స్థానం వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు.

టీఎస్పీఎస్సీ లీకేజ్ పై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే

విచారణ చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-జనగామ

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ పై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు దడిగ సందీప్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. టీఎస్పీఎస్సీ లీకేజీ జరిగి చాలా రోజులు గడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించకపోవడం దుర్మార్గమని విమర్శించారు.తక్షణమే స్పందించి నిరుద్యోగులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే సిట్ విచారణ కాకుండా హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని కోరారు. పేపర్ లీకేజీ వలన నష్టపోయిన నిరుద్యోగులందరికీ రాష్ట్ర ప్రభుత్వం నెలకి 20,000 రూపా యలు ఆర్థిక సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా టిఎస్పిఎస్సిని పూర్తిగా ప్రక్షాళన చేయాలని, పేపర్ లీకేజీకి పాల్పడ్డ ఎంత పెద్ద వ్యక్తులైన కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిస్వాల్ కమిటీ చెప్పిన ఉద్యోగాలన్నింటికీ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వం నిలబడాలన్నారు. నిరుద్యోగ భృతిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలన్నారు. ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల అనుసరించే నిర్లక్ష్య విధానాలు విడనాడి తగిన న్యాయం చేసేఅంతవరకు ఎస్ఎఫ్ఐ ఉద్యమస్తుందని హెచ్చరించారు. ఈనెల7వ తేదీన ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పేపర్ లీకేజీపైన నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని, ఈ సదస్సుకు అధిక సంఖ్యలో నిరుద్యోగులు విద్యార్థులు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మాభిక్షం, జిల్లా ఉపాధ్యక్షుడు లవ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు యాకు, వంశీ, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కళ్యాణ్, మారేడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని మెట్లతిమ్మాపురంలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో మొట్ల తిమ్మాపురం గ్రామం వట్టే వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణంనకు 2 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శనివారం మొట్ల తిమ్మాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ బిజ్జ స్వరూప ఆధ్వర్యంలో సీఎం కేసిఆర్, గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతీ రాథోడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిందు మాట్లాడుతూ ఎప్పటి నుండో గ్రామానికి ఉన్న తీరని కోరిక నెరవేరిన వేళ ఇదిఅని ఈ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలుపుతూ గతంలో ఏ పార్టీ గానీ, ఏ ప్రభుత్వం గానీ చేయని పనులను, మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మన ప్రభుత్వం కల్పిస్తున్నదని, పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా పల్లెలు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయని, మెట్లతిమ్మాపురం గ్రామంలో సిసి రోడ్లు, లైబ్రరీ, సమ్మక్క సారలమ్మ గుడికి బోరు, పైప్ లైన్ సౌకర్యం, ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణం వంటి మొదలగు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని త్వరలో బ్రిడ్జికి మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సర్పంచ్ బిజ్జా స్వరూప, వెంకట్రాంపురం ఉప సర్పంచ్ పెండ్యాల సుధాకర్, బిఆర్ఎస్ నాయకులు జరుపుల శ్రీనివాస్, గుగులోత్ మంగిలాల్, బిజ్జ వేంకటేశ్వర్లు, బిజ్జ రామచంద్రయ్య, దొర, పటేల్, బిజ్జ విశ్వనాథం, బీజ్జ శ్రీను, ఎర్రమ్మ, పాపయ్య, నర్సింహ రావు, బానోత్ మంత్రియ, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

తపాల పొదుపు ఖాతాలో భారీగా పెరిగిన వడ్డీ రేట్లు

తపాల శాఖ సహాయ పర్యవేక్షకులు, ఎల్ సైదా నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

తపాలా కార్యాలయం ప్రజలు ఇష్టపడే విధంగా చిన్న మొత్తాల పొదుపు పథకాలు భారతదేశంలో బాగా ప్రాచుర్యం పొందాయని,అందరూ పెట్టుబడి పెడుతున్నారని అందుకు అనుగుణంగా తపాలాశాఖ ఏప్రిల్ ఒకటి నుంచి పొదుపు ఖాతాలపై వడ్డీ శాతం పెంచినట్లు తపాల శాఖ మహబూబాబాద్ సహాయ పర్యవేక్షకులు ఎల్ సైదా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం మద్దతు ద్వారా డబ్బు హామీ, రాబడితో సురక్షితమైన పెట్టుబడులను, అందించడం లక్ష్యంగా పెట్టుకున్న పథకాలు పెట్టుబడిదారులలో పొదుపు అలవాటును ప్రోత్సహించడానికి పోస్ట్ ఆఫీస్ పథకాలు ప్రారంభించబడ్డాయన్నారు. పోస్ట్ ఆఫీస్‌లో అనేక రకాల స్కీంలు ఉన్నాయని, ఖాతాలో వడ్డీ ఖాతాలు ఉన్నాయని తెలిపారు.పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ ఖాతా, ఐదు సంవత్సరాల పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ ఖాతా, పోస్ట్ ఆఫీస్ టైం డిపాజిట్ ఖాతా, పోస్ట్ ఆఫీస్ నెలవారి ఆదాయ పథకం ఖాతా, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్,15 సంవత్సరాల పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతా, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్లు, కిసాన్ వికాస పత్రం, సుకన్య సమృద్ధి యోజన పథకం, లాంటి స్కీములు అందుబాటులో ఉన్నాయని పూర్తి వివరాలకు పోస్ట్ ఆఫీస్‌లో సంప్రదించాలని సైదా నాయక్ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను తగ్గించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఏప్రిల్ ఒకటి నుంచి భారతదేశ వ్యాప్తంగా అమలులోకి వస్తున్న ప్రాణాంతక వ్యాధుల నిరోధకపు మందులపై 12/ పెంచిన ధరలతో పాటు, టోల్ టాక్స్‌లు ఇతర వస్తువులపై విధించిన అదనపు ధల పెంపు ఉపసంహరించుకోవాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. నేడు మహబూబాబాద్‌లో ఒక ప్రకటన విడుదల చేసింది. ఇందులో మోడీ -అమిత్ షాలు "అచ్చేదిన్" అంటూ అధికారంలోకి వచ్చి గత ఎనిమిది సంవత్సరాలలో ఇప్పటికే పెంచిన పెట్రోల్, డీజిల్ బారాలతో పాటు నేటి నుండి టీవీలు, రిఫ్రిజిరేటర్లు, గృహ అవసరాలకు మానవ అవసరాలకు వాడుతున్న అన్ని రకాల వస్తువులపై పన్నుల భారాన్ని వేయటం సిగ్గుచేటని, దేశవ్యాప్తంగా హిందూ ధర్మం గురించి గొప్పగా మాట్లాడుతూ వారి రక్షణ కోసమే పుట్టామని చెబుతున్న బిజెపి-ఆర్ఎస్ఎస్ నేటి ఈ పన్నుల భారం 100 కోట్ల మంది హిందువులపై మోపటం ఏ హిందూ ధర్మమని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ప్రశ్నిస్తుందన్నారు.

ఆన్లైన్లో దరఖాస్తు చేసిన వారికి ఇండ్లు ఇస్తే ఊరుకోం

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



నవతెలంగాణ-జనగామ

2012-13 సంవత్సరంలో గత ప్రభుత్వం హయాంలో ఇళ్ల స్థలాల పట్టాలు పొందిన వారికి పట్టాలు పొందిన వారికి కాకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేసిన వారికి ఇండ్లు ఇస్తే ఊరుకునేది లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శనివారం సీపీఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ మండల స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సుమారు నాలుగు గంటల వరకు లబ్ధిదారులతో కలసి ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలనలో షామీర్పేట శివారు ప్రస్తుతం జనగామ పట్టణంలో 1144 మందికి పట్టాలివ్వడం జరిగిందన్నారు.పట్టాలు పొందిన వారికి కాకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేసిన వారికి ఇండ్లు ఇస్తామంటూ లబ్ధిదారులను బయాందోళనకు గురిచేస్తున్నారని విమర్శించారు. పట్టాదారులకు కాకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేసినవారికి ఇస్తే ఊరుకోమన్నారు. 2018 సంవత్సరం నుంచి 3డవ విడత ఇందిరమ్మ లబ్ధిదారులతో జరిపిన చర్చల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం వారికి డబల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరినప్పటికీ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తించడంతో సీపీఎం నాయకత్వం అనేక రూపాల్లో లబ్ధిదారులతో పోరాటం చేస్తుందని తెలిపారు. లబ్ధిదారుల విషయంలో హైకోర్టులో కేసు వేశామన్నారు. గౌరవ హైకోర్టు లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేయడం తగదని చెప్పిందన్నారు. కానీ ప్రభుత్వం పట్టాలు ఉన్న వారికి కాకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి వార్డు సభలు నిర్వహించి ఇండ్లు ఇస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వ అధికారులు పట్టాలున్న వారికి, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారితో కలపి వార్డు సభలు నిర్వహించి ఇస్తామంటే ఊరుకోమన్నారు. పట్టాలున్న వారికి ఇచ్చినా తర్వాత ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇవ్వాలని, పట్టాలు కల్గిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్పందించిన తహసీల్దార్ రవీందర్ లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఈ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, బోట్ల శేఖర్, పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, బోడ నరేందర్, పి.ఉపేందర్, ఆఫీస్ ఇంచార్జి బిట్ల గణేష్, 3డవ విడత ఇండ్ల పట్టాల లబ్ధిదారుల సంఘం అధ్యక్షులు కళ్యాణం లింగం, లబ్ధిదారులు ఎండి.గౌసియా,ఉమా,పాముకుంట్ల చందు,మచ్చ వరలక్ష్మి, రజిత, పద్మ స్వరూప, లక్ష్మి, భూలక్ష్మి, అండాలు, మైసమ్మ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-పెద్దవంగర

మండల కాంప్లెక్స్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో నాయకులు శనివారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిశారు. వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి సీడీఎఫ్ నిధుల నుండి నిధులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. నూతన మండలం పెద్దవంగరను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్, తొర్రూరు మాజీ ఏఎంసీ చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పాలకుర్తి యాదగిరిరావు,మండల ప్రచార కార్యదర్శి పసులేటి వెంకట్రామయ్య, నాయకులు ముప్పలా సురేష్, గిరాగాని రవి ఉన్నారు.

ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటా : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ జాఫర్‌ఘడ్ మండల అధ్యక్షుడు జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, పార్టీ తరపున ప్రచారం, సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి, ఆఫీస్ ఇంచార్జీ ఆకుల కుమార్, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటిసిలు సింగపురం దయాకర్, గుర్రం రాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, యూత్ నాయకులు ప్రసాద్, అశోక్, బొంకూరి మహేష్, గుండె అనిల్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేస్తాం

నవతెలంగాణ-పెద్దవంగర



అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని జిల్లా సహకార అధికారి, మండల ప్రత్యేక అధికారి ఎస్డీ ఖుర్షీద్, మండల ఏవో కుమార్ యాదవ్ అన్నారు. మండలంలోని చిట్యాల, బొమ్మకల్, పోచారంలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటల జాబితా సిద్ధం చేస్తున్నారని, నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి, ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కూలీలకు సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అశోక్, రైతులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలోనీ తహసిల్దారు గారి కార్యాలయంలో నిర్వహించబడుతున్న ఆధార్ కేంద్రాన్ని జనగామ జిల్లా ఈ మేనేజర్ దుర్గారావు, జనగామ జిల్లా మేనేజర్ రాజు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హరి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ డిస్టిక్ మేనేజర్ దుర్గారావు మాట్లాడుతూ 2015 కంటే ముందు ఆధార్ దిగిన వారు తప్పకుండా ఆధార్ డాక్యుమెంట్ అప్డేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు పౌరసేవలను పొందాలనుకునేవారు ఆధార్ అప్డేట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. వివిధ ఉద్యోగాల దరఖాస్తులకు, బ్యాంకు ఖాతాలు తెరవడానికి, ధృవపత్రాలు పొందేందుకు, స్థలాల రిజిస్ట్రేషన్స్, సిమ్ కార్డ్ తీసుకునేందుకు, రేషన్ కార్డు పొందడం వంటి పలువు సేవలను సులభంగా పొందాలంటే తప్పకుండా అందరూ ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఆధార్ కేంద్రం నిర్వాహకులు బ్రహ్మాచారి పాల్గొన్నారు.

అధిక సాంద్రత పత్తి సాగుపై అన్నదాతకు అవగాహన

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



అధిక సాంద్రత విధానంలో పత్తి సాగుతో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. శనివారం మండలంలోని మీదికొండ గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంషెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక ఉమ్మడి జిల్లా సౌజన్యంతో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈమేరకు వ్యవసాయ ఉత్పాదకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్తలు బి.రాంప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ సర్కారు సూచనల మేరకు జిల్లావ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు ప్రత్యేక ప్రోత్సాహం అందించడంతో అధిక సాంద్రత విధానంలో పత్తి సాగుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. అధిక సాంద్రత విధానంతో పంట సాగు విధానం బాగుంటుందని, 25నుంచి 30వేల మొక్కలు వచ్చే అవకాశం ఉందని, మొక్క యెత్తు పెరగకుండా జాగ్రత్తలు పాటిస్తే, హెచ్‌డీపీయస్ పద్ధతి, చమత్కర్ మందు వినియోగిస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రత్తి పంట సస్యరక్షణ చర్యలపై వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ప్రశాంతి, మాధవి, అశ్విని, ఏరువాక అనిల్ కుమార్, సర్పంచ్ నాగరబోయిన మనేమ్మ, ఏఓ చంద్రన్ కుమార్, రైతు సమన్వయ సమితి సభ్యులు కేశరాజు నరహరి, దేశ్ పాండే ఫౌండేషన్ ఇంచార్జీ వెంకటేశ్వర్లు,గ్రామఅధ్యక్షుడు గొడుగుసంజీవ, కుమార్,రమేష్, టీం సభ్యులు, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-లింగాలగణపురం





రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారి నెల్లుట్ల గ్రామ సమీపంలోని ఆర్టీసీ కాలనీ బైపాస్ వద్ద శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం హైదరాబాద్ నుండి వరంగల్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం, కారు నెల్లుట్ల ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఢీకొనడంతో మహబూబాబాద్‌కు చెందిన బానోత్ బాలు కుడికాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి రూరల్ సీఐ సంతోష్, ఎస్ఐ ప్రవీణ్ చేరుకొని క్షతగాతుని108లో ఆసుపత్రికి తరలించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డాక్యతండాలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సామాగ్రి చోరీ

నవతెలంగాణ-గార్ల



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో సామాగ్రి చోరీకి గురైన సంఘటన మండలంలోని గోపాలపురం పంచాయతీ డాక్యతండలో శనివారం చోటు చేసుకుంది. విద్యుత్ ఎఈ మహేందర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం డాక్యతండాలోని ఓ రైతు మిరప చేనులో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులో విలువైన రాగి తీగ, అయిల్‌ను దొంగిలించినట్లు తెలిపారు. స్థానిక రైతుల ద్వారా సమాచారం అందుకున్న మహేందర్ బాబు చోరికి గురైన ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించారు. చోరికి గురైన ట్రాన్స్ ఫార్మర్ సామాగ్రి విలువ యాభై వేల రూపాయలు ఉంటుందని, చోరీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసినట్లు ఎఈ మహేందర్ తెలిపారు. చోరీ జరిగిన ప్రాంతాన్ని ఎస్సై బానోత్ వెంకన్న పరిశీలించి వివరాల నమోదు చేసుకున్నారు.

ఉచిత వైద్య శిబిరం




నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మెడికేర్ హాస్పిటల్ డైరెక్టర్ ఫాదర్ చిన్నప్ప రెడ్డి, పిఎస్ఎఫ్ గ్రూప్ సహకారంతో సేనర్జియా గ్రూప్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని శనివారం మండల కేంద్రంలోని పంచాయతీ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మల్కాపూర్ విచారణ గురువులు ఫాదర్ దాసయ్య, సేనర్జియా గ్రూప్ చైర్మన్ బ్రదర్ జాన్, కోఆర్డినేటర్ కొయ్యడ శ్రీను ప్రారంభించి మెడికేర్ హాస్పిటల్ సేవలను వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ ఉద్దేమారి రాజ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారని, పేదలకు వైద్యం అందించాలనే సంకల్పంతో అనుభవజ్ఞులైన వైద్యుల సమక్షంలో మెడికేర్ ఆసుపత్రి సహకారం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో 200మందికి వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు తిరుమల రావు, రాజారావు, రవీందర్,రమ్య,పంచాయితీ కార్యదర్శి అజిత్ పాషా, ఉప సర్పంచ్ పిట్టల మహేందర్, పీఎస్ఎఫ్ గ్రూప్ సభ్యులు విజేందర్, కార్తిక్, వినయ్, సందీప్ పాల్గొన్నారు.

ధ్వజస్తంభ, బొడ్రాయి ప్రతిష్టకు చిలువేరు సహాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలో శివ కోటేశ్వర స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట,గ్రామ దేవతలు, బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన విషయంలో కాట్రపల్లి గ్రామ పెద్దలు,వివిధ పార్టీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కేసముద్రం మండల నాయకులు, గోపా మాహబూబాబాద్ డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్యగౌడ్‌ను సంప్రదించి దేవతల విగ్రహ ప్రతిష్టాత్మకాలకు సహకరించాల్సిందని కోరగా వెంటనే స్పందించిన సమ్మయ్య గౌడ్, రైతు సమన్వయ సమితి కేసముద్రం మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్‌తో కలిసి 10,116 రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా హాజరైన కాట్రపల్లి గ్రామస్థులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సమ్మిగౌడ్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి సర్పంచ్ జల్లే సైదమ్మ- రవీందర్, కాట్రపల్లి మాజీ ఎంపీటీసీ బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఎదరబోయిన సూరయ్య, ఆర్ఎంపి సుధాకర్, రాకేష్ రెడ్డి, కాట్రపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏ స్థాయికి ఎదిగిన పుట్టిన ఊరిని మరవద్దు : కరుణాకర్

నవతెలంగాణ-పెద్దవంగర



ఏ స్థాయికి ఎదిగిన మనం పుట్టిన ఊరిని మరవద్దని టువేల్ హెల్త్ క్యాపిటల్ సంస్థ సీఈఓ రావుల కరుణాకర్ అన్నారు. శనివారం మండలంలోని గంట్లకుంట ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులకు నీటి వసతి కోసం ఆయన 65 వేల రూపాయలతో బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తిరీత్యా హైదరాబాదులో స్థిరపడిన, పుట్టిన గడ్డపై గత కొంత కాలంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఇతరులకు సేవలు అందించడం ద్వారా ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో మెలగాలని సూచించారు. రాబోయే రోజుల్లో గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడతానని చెప్పారు. కార్యక్రమంలో ఆంజనేయ ఆలయ కమిటీ సభ్యులు జిలకర అశోక్, బందు వెంకన్న, రావుల సత్తయ్య, మద్దె నాగేశ్వరరావు, ముత్తినేని సోమన్న, చెరుకు సత్యం, కన్నె సంతోష్, సతీష్, కొమురమల్లు, హరిబాబు, శ్రీకాంత్, ప్రసాద్, గులాం అహ్మద్, మహేష్, సమ్మయ్య పాల్గొన్నారు.

పెరుగుతున్న ధరలు - తరుగుతున్న ఆదాయం..!

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని బాలాజీపేట గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శనివారం దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రం అంతులేని ధరను పెంచేస్తుందని, బతకడానికి బుక్కెడ బువ్వ దొరకని వారు దేశంలో 19.40 కోట్ల మంది ఉన్నట్లుగా ప్రపంచ ఆహార సంస్థ ప్రకటించిందని, రోగం వస్తే మందు గోలీలు కొందామంటే నేటి నుంచి మందుల ధరలు 12.12% పెరిగాయని, కళ్ళజోడు కొందామంటే నిన్నటి ధర కంటే నేడు 15% పెరిగిందని అన్ని రకాల మందులు పెరిగిన ధరలు 12,250 కోట్లు ధరలకు పెరిగాయని పేర్కొన్నారు. నిత్యవసర వస్తువులన్నింటికీ 20% ధరలు పెరిగి పెరిగాయి చెప్పులు, సైకిళ్లు, పిల్లలు ఆడుకునే బొమ్మలతో సహా అన్నింటికీ ధరలు విపరీతంగా పెరిగాయని, బంగారం ధర ఆకాశాన్నింటిందని, 1991లో క్వింటా పత్తి విలువకు ఒక తులం బంగారం వచ్చేదని, నేడు 60000 దాటిందని, పెట్రోల్ ముడి సర్కు పీపా ధర 110 రూపాయల నుండి 70 రూపాయలకు తగ్గిందని, అయినా పెట్రోల్ ధర లీటరుకు 110 రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. 70 కిలోమీటర్లకు ఒక టోల్‌గేట్ పెట్టి వందల రూపాయలు వసూలు చేస్తున్నారని, బస్సు చార్జీలు 5 రూపాయలు పెంచారని, కరెంటు సర్‌చార్జిల పేరుతో యూనిట్‌కు 30 శాతాన్ని పెంచి అదనపు భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మోడీ ప్రభుత్వం అధికారానికి వచ్చిన 8 సంవత్సరాల కాలంలో పెట్రోల్ ఉత్పత్తులపై 30 లక్షల కోట్ల భారాన్ని ప్రజలపై మోపాడనిఅన్నారు. రైతుల పంటలకు తప్ప అన్ని రకాల వస్తువులపై విపరీతంగా ధరలు పెంచడాన్ని ఖండిస్తున్నట్లు ప్రశ్నించే వారి పై దాడులు చేస్తూ భయానక చర్యలను సృష్టించే కేంద్ర ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తు జరిగే పోరాటాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న, పివైఎల్ మండల అధ్యక్షులు గుడిబోయిన రమేష్, పీడీఎస్‌యూ జిల్లా నాయకులు కొత్త సికేస్, రామచంద్రుల మురళి, ఎర్రమళ్ళ వెంకన్న, కొత్త రామదాస్,నిమ్మరబోయిన సహదేవ్, గుడిబోయిన ధనమ్మ, జి.వినోద, సుగుణ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

గొర్ల పంపిణీ బదులు నగదు బదిలీ చేయాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్





రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా త్వరితగతిన గొల్లకురుమల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయాలని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) చిల్పూర్ మండల అధ్యక్షులు బుయ్య శేఖర్, కార్యదర్శి ఆవుల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చిల్పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సొసైటీ సభ్యుల సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల అభివృద్ధి కోసం, రాష్ట్రవ్యాప్తంగా 18 సంవత్సరాలు గల, ప్రతీ ఒక్కరికి గొర్రెల పంపిణీలో భాగంగా 20 గొర్రెలు, ఒక పొట్టేలు ఇచ్చే కార్యక్రమాన్ని ఐదు సంవత్సరాల క్రింద ప్రారంభించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని నిర్ణయం కేవలం ఒకే విడత పూర్తి చేసిందని తెలిపారు. అందులో కూడా అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కనీసం రెండో విడతలో తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. నేరుగా గొల్ల కురుమలు ఖాతాల్లోకి నగదు బదిలీ చేసి, ఆదుకోవాలని, ఇటీవల కురిసిన వడగండ్లవానకు చనిపోయిన జీవాలకు ఇన్సూరెన్స్ పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర కోటిలింగం, ఆవుల పెద్దపురం, దండిగ రాజారాం, బోడ రాజకొమురయ్య, గుంటి బిక్షపతి,రాజయ్య, దండిగ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వర్షానికి చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లించాలి

జఫర్‌గడ్ : ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీలో భాగంగా త్వరగా గొల్లకురుమల అకౌంట్లోకి నగదు బదిలీ చేయాలని తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘంట జిఎంపిఎస్ జనగాం జిల్లా ఉపాధ్యక్షులు ఎక్కల రాజబీరయ్య, మండల అధ్యక్షులు కత్తుల రాజు ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన సొసైటీ సభ్యుల సమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎక్కల రాజబీరయ్య హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమల గొర్రెల పంపిణీలో మధ్య దళారులు,ఆంధ్ర బ్రోకర్లు ఎక్కువగా లబ్ది పొందారన్నారు. రెండో విడతలో అవినీతి జరగకుండా ఉండాలంటే గొల్ల కురుమలకు నేరుగా అకౌంట్లోకి నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మునుగోడు నియోజకవర్గంలో ఉపఎన్నికల సందర్భంగా గొల్లకురుమలకు అకౌంట్లోకి నగదు బదిలీ చేశారని, రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వడగండ్ల వర్షానికి జిల్లా వ్యాప్తంగా కొన్ని వందల గొర్రెలు చనిపోయాయాని, వెంటనే గొర్రెలకు ఇన్సూరెన్స్ పథకం ప్రభుత్వం ప్రవేశపెట్టాలని ఆయన అన్నారు, మూగజీవాలు చనిపోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గబ్బి రాజు, నక్క మల్లేష్, జల్లెల రవిజల్లెల కుమార్, కత్తుల సుమన్, తనక్క మల్లేష్, వంగ మల్లయ్య, తీగల నాగరాజు, తీగల రాజు, నక్క అశోక్, కత్తుల రాజు, బెల్లి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

పోడు భూముల పట్టాలు ఇచ్చే వరకు పోరాటం : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు



రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో తొమ్మిదేళ్లుగా ప్రజలను ఊరిస్తూనే ఉన్నారని స్వంత ఇంటి స్థలం ఉన్న వాళ్లకు ఇంటి నిర్మాణం కోసం నిధుల మంజూరు విషయమై ఇంతవరకు నిధులు ఇవ్వలేదనీ కాంగ్రెస్ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఎద్దేవా వేశారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బడ్జెట్‌లో ప్రకటించిన ఈ పథకానికి ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదని తెలిపారు. నిరుద్యోగులకు ఇస్తామన్న 3,016 రూపాయలు నిరుద్యోగ భృతి ఏమైందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నోటిఫికేషన్లు వేస్తే పేపర్ లీకేజీ చేసి నిరుద్యోగ జీవితాలతో చెలగాటం ఆడుతున్నా ప్రభుత్వం లీకేజీ వెనుకాల ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని, దీని వెనుక ఉన్న పెద్దలను గుర్తించాలని డిమాండ్ చేశారు. పోడు భూముల సమస్య పరిష్కారం కోసం స్వయంగా ముఖ్య మంత్రి కెసిఆర్ కుర్చీ వేసుకుని పోడు భూముల సమస్య పరిష్కరిస్తా అని చెప్పిన ముఖ్య మంత్రి కెసిఆర్‌కి కుర్చీ దొరకడం లేదా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కెసిఆర్ ఏక కాలంలో రైతు రుణమాఫీ చేస్తాం అని రైతుల మోసం చేశారనీ, కెసిఆర్ మాయ మాటలు ఇక ప్రజలు నమ్మరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేస్తాం అని, పోడుభూములకు పట్టాలు ఇస్తామని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం అని, పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రావడం కోసం ఒక్క అవకాశం ప్రజలు ఇవ్వాలని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,ఎండీ అఫ్సర్ పాషా,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,బండి శ్రీనివాస్, జడ్పీటీసీ నామకరం చంద్, గాంధీఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి,వైస్ చైర్మన్ మర్రి రాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడు విరేష్ ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి, నల్లెల భరత్ కుమార్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సుమన్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు జనగాం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏజన్సీలో యాక్షన్ టీం కదలికలు

అప్రమత్తమైన పోలీసులు - ముమ్మరంగా వాహనాల తనిఖీ

నవతెలంగాణ-వెంకటాపురం



ఏజన్సీలో మావోయిస్టు యాక్షన్ టీం సంచరిస్తున్నట్లు ఉన్నతాధికారుల హెచ్చరికల నేపథ్యంలో వెంకటాపురం పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంకటాపురం సర్కిల్ పరిధిలో సీఐ కాగితోజు శివప్రసాద్ ఆదేశాల మేరకు వెంకటాపురం, వాజేడు, పేరూరు ఎస్సైలు కొప్పుల తిరుపతి రావు,అశోక్‌లు జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు చేపట్టారు. వెంకటాపురం సీఐ శివప్రసాద్ భద్రాచలం-వెంకటాపురం ప్రధాన రహదారిపై సూరవీడు, అలుబాక గ్రామాల వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. వాహన దారుల పత్రాలను క్షున్నంగా పరిశీలించారు. నూతన వ్యక్తులు సంచరిస్తే తప్పకుండా సమాచారం అందించాలని సూచించారు. వెంకటాపురం, వాజేడు ఏజన్సీ మండలాల్లో మావోయిస్టు యాక్షన్ టీమ్ సంచరిస్తున్నట్లు ఉన్నతాధికారుల హెచ్చరికల నేపథ్యంలో అనుమానిత మావోయిస్టు చిత్ర పటాలతో కూడిన కరపత్రాలను ప్రదర్శిస్తూ ఏజన్సీలో ప్రజలను చైతన్య వంతం చేస్తున్నారు. కరపత్రాల్లో ఉన్న వ్యక్తులు సంచరిస్తే సమాచారాన్ని వెంకటాపురం సీఐ నెంబర్ 8712670114 వెంకటాపురం, వాజేడు, పేరూరు ఎస్సైల నెంబర్లకు 8712670098-96-94ల నెంబర్లకు సమాచారం అందివ్వాలని సీఐ కాగితోజు శివప్రసాద్ తెలిపారు. ఛత్తీస్గఢ్-తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేశారు. వాజేడు, వెంకటాపురం మండలాల్లో మావోయిస్టు టార్గెట్లను పోలీసులు అప్రమత్తం చేశారు.

విజయ పాల డైరీ ధరల పెరుగుదల : చైర్మన్ సమ్మయ్య

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



రాష్ట్ర ప్రభుత్వం విజయ పాల రేట్లను బాగా పెంచిందని ఈ అవకాశాన్ని పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ సమ్మయ్య అన్నారు. శనివారం పాలకేంద్రంలో జరిగిన సమావేశంలో పాల ఉత్పత్తిదారులతో చైర్మన్ సమ్మయ్య మేనేజర్ వెంకటనారాయణలు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు ప్రభుత్వ విజయ డైరీ ఏప్రిల్ మొదటి రోజు నుంచి పెంచామని పాడి రైతులు సద్వినియోగం చేసుకొని ప్రైవేటుదారులకు పాలు పోసి నష్టపోవద్దని వారు రైతులను కోరారు. గణనీయంగా పెంచిన రాష్ట్ర డైరీ చైర్మన్ సోమ భరత్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల నుంచి పాల ఉత్పత్తిదారులు, అధ్యక్షుడు కార్యదర్శులు డైరీ స్టాఫ్ అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు



ఫీల్డ్ అసిస్టెంట్ శంకర్ నారాయణ గౌడ్ పై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మండల కేంద్రంలోని గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు గాడిపెల్లి నరసయ్య, ఉపాధ్యక్షులు గాడిపెల్లి వెంకన్న డిమాండ్ చేశారు. ఎంపీపీ కుమారుడు వల్లూరి చెన్నారెడ్డి అధికారం అంగ బలంతో బీసీలు అణగారిన వర్గాలపైన దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఇలాగే అరాచకాలు చేస్తే సహించబోమని అన్నారు. ఇప్పటికైనా గౌడ కులస్తులంతా ఐక్యతతోనే ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొందామన్నారు. గౌడ సంఘం సభ్యులు శ్రీను, వెంకటయ్య, రవి, నగేష్, శేఖర్, బాలయ్య, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడత గొర్రెల పంపిణీకి కట్టుదిట్టమైన చర్యలు

వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్

నవతెలంగాణ- ములుగు



గ్రామాలలో సంపద పెంచే దిశగా సీఎం కేసీఆర్ ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి రెండవ విడత గొర్రెల పంపిణీ, కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76, 118 ప్రభుత్వ జీఓల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడు భూముల పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ వై.వి. గణేష్‌తో కలిసి జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. గొర్రెల యూనిట్ వ్యయాన్ని ప్రభుత్వం 1.25 లక్షల నుంచి 1.75 లక్షలకు పెంచిందని, వీటిలో 25 శాతం అంటే 43 వేల 750 రూపాయలు లబ్దిదారుడి వాటా, మిగిలిన ఒక లక్షా 31 వేల 250 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేస్తుందని, జిల్లాలో ఉన్న లబ్దిదారులతో అవగాహన సమావేశాలు నిర్వహించి లబ్దిదారుల నుండి వాటా సేకరించాలని మంత్రి తెలిపారు. గొర్రెల కొనుగోలుకు సంబంధించి సమీపంలో ఉన్న మార్కెట్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని, ప్రతి జిల్లా నుంచి సీనియర్ స్థాయి అధికారిని నియమించి గొర్రెలను కోనుగోలు చేయాలని అన్నారు. ప్రతి గొర్రెకు భీమా సౌకర్యం, జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి జిల్లాలో గొర్రెల రవాణా కోసం టెండర్లు చేపట్టాలని తెలిపారు. ప్రతి జిల్లాలో గొర్రెల కోనుగోలుకు సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, కలెక్టర్‌ల ఆధ్వర్యంలో పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం కంటి వెలుగు అంశం పై రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ కంటి వెలుగు శిబిరాల నాణ్యత నిరంతరం పరిశీలించాలని, జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా పర్యటించాలన్నారు. ఆరోగ్య మహిళ కేంద్రాలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. భూముల క్రమబద్ధీకరణ అంశానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్య 58, 59, 76, 118లకు సంబంధించి పురోగతి పై సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వు 58 సంబంధించి పెండింగ్ పట్టాల పంపిణీ వారం రోజులో పూర్తి చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 కు సంబంధించి క్రమబద్ధికరణ రుసుము వసూలు పై శ్రద్ధ వహించాలని త్వరితగతిన రుసుం వసూలు పూర్తి చేసి పట్టాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల కేటాయింపులో మంచి పురోగతి ఉందని సీఎస్ అభినందించారు. ఏప్రిల్ 15 నాటికి లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ నమోదు పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో వివిధ అంశాల పై జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య సమీక్షిస్తూ, జిల్లాలో గొర్రెల రవాణాకు ఈ టెండర్ ప్రక్రియ పారదర్శకంగా నిబంధనల మేరకు జాగ్రత్తగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కంటి వెలుగులో రీడింగ్ గ్లాస్, ప్రిస్క్రిప్షన్ గ్లాస్ పెండింగ్లో లేకుండా పరీక్షలు చేయించుకున్న వారికి పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళా క్యాంప్ నిర్వాణలో మహిళలకు ముందస్తు సమాచారం అందించాలని జిల్లా వైద్యాధికారిని కోరారు. జిల్లాలో ఏర్పాటుచేసిన ఆరోగ్య మహిళ రెండు సెంటర్లు ఏదిరా, రొయ్యూరులో మహిళలు ఎక్కువ పాల్గొనేలా ప్రచారం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వైద్యాధికారి అప్పయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి విజయభాస్కర్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ మహిళ ఆరోగ్యవంతమైన మహిళ కావాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రతి మహిళను ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద సంపూర్ణ ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని జిల్లా కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పని తీరును సంబంధిత వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద నిర్వహించే8రకాల పరీక్షలను ముందుగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ నిర్వహించాలన్నారు. జిల్లాలో 5 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలైన గంగారం, అయోధ్యపురంలలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించిన టెస్టుల నమూనాలతో పాటు పేషంటులను కూడా ఆర్‌బిఎస్‌కే వాహనాల ద్వారా ఇతర పరీక్షల కొరకు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలన్నారు. తొర్రూరు దంతాలపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సేకరించిన నమూనాలతో పాటు పేషెంట్లను కూడా 102 వాహనాల ద్వారా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తదుపరి టెస్టుల కొరకు తరలించాలన్నారు. కురవి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం జిల్లా కేంద్రానికి దగ్గర్లో ఉన్నందున రవాణాకు ఇబ్బందులు ఉండవని సేకరించిన నమూనాలతో పాటు పేషంట్లను తరలించాలన్నారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా నమూనాల ఫలితాలను బట్టి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమయ్యే ఇతర టెస్టుల కొరకు రేడియాలజీలో ఉన్న ఆల్ట్రా సౌండ్స్ సిటీ స్కానింగ్ ఎక్రే వంటివి వినియోగించుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ టెస్టులకు ప్రతి గురువారం, శుక్రవారంలను కేటాయించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు, జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు శ్రీనివాస్, ఉపవైద్యాధికారులు డాక్టర్ అంబరీష ఉమా గౌరీ, ప్రాంతీయ వైద్య అధికారి డాక్టర్ వైదేహి, కంప్యూటర్ ఆపరేటర్స్ సావిత్రి, సౌమిత్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటు

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని అకినేపల్లి మల్లారం, దోమెడ, గంపోనిగూడెం, బ్రాహ్మణపల్లి, పెరకలకుంట గ్రామాల గోదావరి పరివాహక ప్రాంతంలో గిరిజనులతో గిరిజన మత్స్య కారులకు జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి సమక్షంలో శనివారం నైపుణ్యత పరీక్ష నిర్వహించినట్లు ఐటీడీఏ పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నీలి విప్లవానికి ప్రోత్సాహం అందిస్తుందన్నారు. మత్స్య సంఘాల ఏర్పాటు ద్వారా ఉచిత చేప పిల్లలు, వలలు, తెప్పలు, 75 శాతం రాయితీతో శీతలీకరణ వాహనాలు, సైకిళ్ళు, సైకిల్ మోటార్ వాహనాలే కాకుండా ప్రమాద భీమా క్రింద 5 లక్షల రూపాయలు ప్రభుత్వమే స్వయంగా అందిస్తుందన్నారు. గ్రామంలో జీపీడీపీ ప్రోగ్రాం ద్వారా పంచాయతీ కార్యదర్శులు, పెసా మొబిలైజెర్లు సంయుక్తంగా గిరిజనులకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో మత్స్య క్షేత్రాధికారి రమేష్, మత్స్య పారిశ్రామిక సిబ్బంది భూక్య కృష్ణ, పెసా మొబిలైజర్లు మేకల నర్సింహారావు, చెన్నారపు ఆదిలు పాల్గొన్నారు.

సీనియర్ రిపోర్టర్ వాసుదేవ్ గౌడ్‌కు పరామర్శ

నవతెలంగాణ-ములుగు

సీనియర్ రిపోర్టర్ పంజాల వాసుదేవ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా గాయత్రి గ్రానైట్ అధినేత ముదిరాజ్ కిషన్ పరామర్శించినట్లు తెలిపారు. మండలంలోని గ్రామంలో తన నివాసానికి వెళ్లి శనివారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి ధర్మంలో నీతి, నియమాలతో ఎంత కష్టపడి అయినా ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు వారధిగా పనిచేసే నేడు అనారోగ్యంతో బాధపడుతూ ఉండటం బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో బైరు అశోక్ గౌడ్, బైరు పటేల్ కొమురయ్య, బైరు రవి, వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్ ప్రసాద్, వేణు, రాజు, బైరు వెంకన్న డీలర్, లక్ష్మణ్ నాయక్, సోమ నర్సయ్య, బొలగాని యాకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీచైర్మన్‌కు అస్వస్థత - ఆసుపత్రిలో చేరిక

నవతెలంగాణ-ములుగు



ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌కు అస్వస్థతకు గురికావడంతో హన్మకొండలోని ఆసుపత్రిలో చేరికయ్యారు. శనివారం ములుగు జడ్పీ కార్యాలయంలో నిర్వహించాల్సిన స్థాయి సంఘం సమావేశాలకు హాజరయ్యేందుకు హన్మకొండలోని తన ఇంటి నుండి బయలు దేరే క్రమంలో ఇంట్లో చాతి నొప్పితో కుప్పి కూలి పడిపోగా వెంటనే స్పందించిన ఆయన భార్య రమాదేవి సిపిఆర్ నిర్వహించి అంగ రక్షకుల సహాయంతో ఆయనన ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య పరీక్షల అనంతరం ఆసుపత్రి వర్గాలు మైల్డ్ స్ట్రోక్ కారణంగా ఇలా జరిగిందని తెలుపుతూ వైద్యుల పర్యవేక్షణలో ఆయకు చికిత్స అందిస్తున్నారు.

మానవత్వం చాటుకున్న బాల్య మిత్రులు

నవతెలంగాణ- దంతాలపల్లి



మండలంలోని దాట్ల గ్రామంలో ఇటీవల అనివార్య కారణాల వల్ల ఆత్మహత్య చేసుకున్న జంపాల మహేశ్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి తల్లిదండ్రులకు అండగా నిలిచిన పదవ తరగతి 25 మంది మిత్రులు సహకారంతో పది వేల రూపాయల ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహేష్ తల్లితండ్రులకు మేమున్నాం అనే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి బ్యాచ్ మిత్రులు బోర శ్యామ్, గుండగాని హరీశ్, సంపెట సురేశ్, చిర్ర సతీష్,నాగుల శేఖర్,చిత్తలూరి యాకన్న, జంపాల రమేశ్ ,తదితరులు పాల్గొన్నారు.

మద్దెర్ల రమేష్‌కు తెలుగు సాహిత్యంలో డాక్టరేట్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని జడ్పిహెచ్ఎస్ తాళ్లపూసపల్లిలో తెలుగు పండిట్ మద్దెల రమేష్‌కు ఇటీవల కేయూ తెలుగు సాహిత్యంలో గౌరవ డాక్టరేట్ పొందినందుకుగాను మద్దెర్ల రమేష్‌ను ఘనంగా సన్మానించారు. కేసముద్రం మండల వైస్ ఎంపీపీ రావుల నవీన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రమేష్‌కి డాక్టర్ రావడం తాళ్ల పూసపల్లికి గర్వకారణమన్నారు. ముఖ్యంగా రమేష్ జ్ఞానం భావితరాలకు ఎంతో ఉపయోగ పడుతుందని, విద్యార్థులు రమేష్‌ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కే.యాదగిరి, దుస్స సుధాకర్, నరేటి కొమురయ్య, గొర్రె వెంకన్న, పిఆర్‌టియు మండల బాధ్యులు బీరం జనార్దన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, కోట్య, గోపికృష్ణ, సోమయ్య, కుమార్ మల్లారెడ్డి, ఫాహిమ్, వ్యాయామ ఉపాధ్యాయుడు నజీర్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

మండల ప్రత్యేక అధికారి ఎస్డీ ఖుషీద్

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని చిన్నవంగరలో నూతనంగా నిర్మిస్తున్న కేజీబీవీ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి ఎస్డీ ఖుషీద్ అన్నారు. తుది దశకు చేరిన నిర్మాణ పనులను మండల అధికారులతో కలిసి పర్యవేక్షించారు. గదులు అన్నింటిని తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయని, ఫ్లోరింగ్, పెయింటింగ్ వంటి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఏఈఓ అశోక్, కేజీబీవీ ప్రత్యేక అధికారి గంగారపు స్రవంతి పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండ గ్రామానికి చెందిన ఆర్ఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లందాస్ కుమార్ తండ్రి వల్లందాస్ ఎల్లయ్య, అదే గ్రామానికి చెందిన కట్టోజు వీరలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మతి చెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను స్థానిక సర్పంచ్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు అమడ గాని రాజుయాదవ్ పరామర్శించి, వారికి ఆర్థిక సహాయంగా 100 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పలయ్య, నాయకులు దుర్గారావు, ఎల్లగౌడు, అయిలయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పట్టపురం వెంకట్ రాజ్, ప్రధాన కార్యదర్శి రంగయ్య, వార్డు మెంబర్ సారంగం, యూత్ అధ్యక్షులు మహేష్, యాకుపాషా, బైరి సతీష్, రాజేష్ మరియు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ ఎంపీపీఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం రాంచందర్ హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండి ఉపాధ్యాయులకు, తల్లితండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం బోధనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు, ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్,కార్యదర్శి బుచ్చిరెడ్డి, పాఠశాల చైర్మన్ రాజేందర్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజలను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా..

రాష్ట్ర సర్పంచుల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు

నవతెలంగాణ-ఆత్మకూర్



కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేసే కార్యకర్తల, నాయకుల కుటుంబాలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని రాష్ట్ర సర్పంచుల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు అన్నారు. శనివారం మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు పెద్దబోయిన రవి,సాంబయ్య తండ్రి గారైన రాములు అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర సర్పంచుల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు హుటాహుటిన అక్కంపేటకు చేరుకుని రాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సాయం అందించారు. మృతికి గల కారణాలను వార్డుమెంబర్ పెద్దబోయిన రవిని అడిగి తెలుసుకున్నారు.కుటుంబానికి అండగా ఉంటు అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్,జిల్లా ఓబిసి సెల్ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజ్,నియోజకవర్గ కోఆర్డినేటర్ బయ్యా తిరుపతి, పాక్స్ చైర్మన్ రవీందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు,ముద్దం సాంబయ్య,గ్రామ అధ్యక్షులు ముద్దం కష్ణ,మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్,వార్డు సభ్యులు ఓదేల రాంబాబు,కడుదుల జనార్ధన్,పెండ్లి రమేష్,ఎరుకల చంద్రపాల్,సంగుల రాజేష్,గోపు మల్లేష్,డీజే పవన్, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో శ్రమిస్తేనే విజయం సొంతం

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు అంకితభావంతో శ్రమించినప్పుడే విజయం మీసొంతం అవుతుంది అని సామాజిక సేవలో జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మహమ్మద్ ఆజాం తెలిపారు. మండలంలోని కొంకపాక ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు సామాజిక, సాంఘీక విద్యా విషయ, పరీక్షలపై అవగాహన మొదలగు ఉపయుక్తమైన జీవన నైపుణ్యాలపై ఆయన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం యం.విశ్వనాధ శర్మ, ఉపసర్పంచ్ రంగు రంజిత్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ, వి.కష్ణమూర్తి,నోముల శ్రీనివాస్, కోతుల కుమార స్వామి, డి.విశ్వనాథం, కత్రోజు వెంకటేశ్వర్లు, వి.సతీష్ లలిత మరియు మమత తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయనను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి గ్రామంలోని మహాత్మా గాంధీ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు మిట్టపల్లి నాగార్జున, కారింగుల రాంబాబు, గోపనపల్లి ఉన్నత పాఠశాల నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు శనివారం పరీక్షలకు అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి హెచ్ఎం జె.లింగమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహాత్మా గాంధీ సేవా ట్రస్ట్ అధ్యక్షులు మిట్టపల్లి నాగార్జున మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశలను, ఆశయాలను దృష్టిలో ఉంచుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదివి పరీక్షల్లో విజయం సాధించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల గౌరవాన్ని ఇనుమడింపజేసేలా ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్ రావు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బెల్లం కుమారస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు నాసం శ్రీనివాస్, వాసవి, అబ్దుల్ గఫార్, కుమారస్వామి, ఫరీద్, శ్రీధర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 3 నుండి 11 వరకు నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్‌సూపరిం డెంట్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రం లో పదో తరగతి పరీక్షలకు మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జెడ్పీఎస్ఎస్ పర్వతగిరి సెంటర్‌లో 177 మంది విద్యార్థులు, మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రం లో 171 మంది విద్యార్థులు,టి ఎస్ డబ్ల్యు ఆర్ఎస్ సెంటర్‌లో 200 మంది విద్యార్థులు పది పరీక్షలకు హాజరౌతున్నట్లు ఆయా పరీక్షా కేంద్రాల సీఎస్‌లు జనగం బిక్షపతి,ఆవుల వెంకటేశ్వర్లు, ఆర్.సోమయ్యలు తెలిపారు. విద్యార్థులు పరీక్షా సమయంనకు ఒక అరగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని వారు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

బీజేపీ రజక సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొన్నే సంపత్ తల్లి కొన్నే రాజమ్మ అనారోగ్యంతో మరణించగా వారి స్వగ్రామం రఘునాథపల్లి మండలం నిధిగొండ గ్రామానికి వెళ్లి వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకి రజక సంఘాల రాష్ట్ర చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దుబ్బాక రమేష్, రజక సంఘాల నాయకులు కతేరపల్లి దామోదర్, రాచర్ల కిరణ్, సంగెం శ్రీనివాస్, ఐలేష్, కుమార్ తదితరులు ప్రగాఢ సానుభూతి తెలిపారు

మండల ప్రధానోపాధ్యాయుల సమావేశం

నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం ఎంఈఓ వెంకటేశ్వర రావు అధ్యక్షతన శనివారం నిర్వహించడం జరిగింది. ఎఫ్ఎల్ఎన్, సి సి ఈ మార్కుల ఎంట్రీ గురించి, మధ్యాహ్న భోజన బిల్లులపై ,స్కూల్ యూనిఫామ్స్, పదో తరగతి పరీక్షల నిర్వహణ పై ఎంఈఓ వెంకటేశ్వరరావు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఐనవోలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీహర్షుడు, స్ట్రాంగ్ టీచర్లు బ్రహ్మచారి, లింగారావు,మనోహర్ రావు మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరావు, కృష్ణమూర్తి, పరమేశ్వర్, సత్యనారాయణ, శ్రీనివాసరాజు, రాము, కిషన్, చంద్రమోహన్ మరియు సీఆర్పీ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-శాయంపేట

ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శెట్టిపల్లి శివాజీ పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆ సంఘం మండల అధ్యక్షులు దుర్నాల రాజు శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓబీసీ సాధన, ఆరె కులస్తుల ఐక్యతే లక్ష్యంగా పనిచేస్తున్న శివాజీపై దాడిని అమానుష చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వం స్పందించి ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని రాజు కోరారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఆలయ నిర్వాహకులు గాదరబోయిన రాజు యాదవ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర దేవాలయ ప్రథమ వార్షికోత్సవలలో భాగంగా ఈ పూజలలో వెయ్యి మంది గ్రామస్తులంతా పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరంఅన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కార్పొరేటర్లు అభినవ్ భాస్కర్, జక్కుల రవీందర్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-రాయపర్తి



కల్లుగీత కార్మికుడు తాటి చెట్టు పై నుండి పడితీవ్ర గాయాల పాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లో స్థానికుల కథనం మేరకు.. మండలంలోని పోతిరెడ్డిపల్లికి చెందిన మందపురి వెంకయ్య శనివారం గ్రామ శివారులోని తాటివనంలో చెట్టుపై కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు 108 వాహనంలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.తమను ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

పట్టణాభివృద్ధికై రూ.100 కోట్లు : పెద్ది

ప్రజాప్రతినిధులు తప్పిదాలను సరిదిద్దుకోవాలి

ఇచ్చిన హామీలు నెరవేర్చాకే ఓట్ల అడుగుతాం..

గులాబీ జెండా మోసినోడికే.. సంక్షేమ ఫలాలు

ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట


"తక్కువ సమయంలో ఎక్కువ సేవలందిస్తూ అత్యధిక నిధులు తీసుకొచ్చి 60 యేండ్లలో లేని అభివృద్ధిని చేసి చూపించాం..గడిచిన నాలుగేండ్లలో అందుబాట్లో ఉంటూ ఆపదలో అండగా నిలిచి ఆదుకున్నాం..ప్రతి ఇంటా ప్రభుత్వ ఫలాలు అందాయి..ప్రతి చోట సంక్షేమాభివృద్ధిపై చర్చపెట్టండి.. ప్రతిపక్ష పార్టీల కుటుంబ సభ్యులను పలకరించండి.. బీఆర్ఎస్ కార్యకర్తలు కార్మోన్ముకులు కావాలి. .ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకం కావాలి..తప్పులు ఉంటే సరిదిద్దు కోవాలి..సీఎం కేసీఆర్‌ను అంతం చేయాలనే ఆ రెండు పార్టీల నేతల కుట్రలను తిప్పికొట్టాలి.." అని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు..ఇచ్చిన హామీలు నెరవేర్చాకే వచ్చే ఎన్నికల్లోఓట్లు అడుగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గులాబీ జెండా మోసినోడికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు..దళిత బంధు పథకాలు ఇస్తామని ఘంటాపదంగా నొక్కిచెప్పారు. శనివారం పట్టణంలోని ఎంఏఆర్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన 4,5,6,7,16,17,23,24 వార్డులకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు.

పట్టణాభివృద్ధికై రూ.100 కోట్ల నిధులను తీసుకొచ్చామని మౌళిక సౌకర్యాలు మెరుగుపర్చడానికి వివిధ రకాలైన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.ఆధునిక వైద్యం అందుబాట్లోకి తీసు కొచ్చేందుకు రూ.60కోట్లతో 250 పడకల ఆసుపత్రిని తీసుకొచ్చామన్నారు. మౌళిక సౌకర్యాలకై మరో రూ.10 కోట్లు కూడా అదనంగా ప్రభుత్వం ఇచ్చిందన్నారు. మరో మూడు నెలలోపు పూర్తి చేసి సీఎం కేసీఆర్‌చే ప్రారంభించి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు.దళిత వాడలో బస్తీ ద వాఖానా నిర్మాణం పూర్తి అయిందని, కొద్ది రోజు ల్లోనే వైద్య సేవలందిస్తామన్నారు. ద్వారకపేటలో బ స్తీ దావఖానా నిర్మాణంలో ఉందని చెప్పారు.సాగు, త్రాగునీటిని అందించాలనే సంకల్పం ఆనతిలోనే నేరవేర్చామన్నారు. సీఎం కేసీఆర్, కేటీఆర్‌ను ఒప్పించి పాకాలకు రూ.300 కోట్లతో గోదావరి నీళ్లు తీసుకొచ్చి నింపుతున్నామని, నర్సంపేట పట్టణానికి రూ.42 కోట్లతో మిషన్ భగీరథ శుద్ధి నీటిని ఇంటింటా అందించడానికి పనులు పురోగతిలో సాగుతున్నాయన్నారు.8లక్షల సామార్ధ్య కలిగిన ట్యాంకులు ఉండగా 32లక్షల సామర్థ్యం కలిగిన ట్యాంకులు నిర్మాణం చేసి శుద్ధి నీటిని అందిస్తామని తెలిపారు. అనేక దఫాలుగా ఓట్లేసు కొని పదవులు అనుభవించిన వారికి సాధ్యం కానిది ఒకేదఫాలోనే తాము పాకాలలోకి గోదావరి నీళ్లు తీ సుకొచ్చి రైతుల కాళ్లు కడిగామన్నారు. ప్రధాన రహ దారిపై ఒక కిలో మీటర్ మాత్రమే ఉన్న సెంట్రల్ లైటింగ్‌ను 12 కిలో మీటర్లకు విస్తరించి పట్టణం లో ఎల్ఈడీ వెలుగులు నింపామని తెలిపారు.కుల సంఘాల ఆత్మగౌవ వేదికలుగా కమ్యూనిటీ హాళ్లను నిర్మాణం చేయాలని నిధులు మంజూరు తీసుకొస్తే కాంగ్రెస్‌కు చెందిన ఓ నాయకుడు కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి ఆపాడని తెలిపారు. అయినా సీ ఎం కేసీఆర్ ఆశీస్సుల తో రెండింతలుగా నిధులు తీ సుకొచ్చి కమ్యూనిటీ హాళ్లను నిర్మిస్తున్నామని తెలిపా రు. రూ.5.50 కోట్ల తో పాకాల ఆడిటోరియాన్ని ని ర్మించామని, త్వరలో రూ.కోటితో అంబేద్కర్ భవన్ ని ర్మాణం చేయబోతున్నామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోవడానికి కిందటి ఎమ్మెల్యే కారణమన్నారు.నాడు ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లను కేటాయించకుండా అడ్డుపడ్డాడని ఆరోపించారు. అయినా ప్రభుత్వం 5 వేల ఇండ్లను మంజూరు చేయ నుందని, సొంతంగా ఇళ్లు నిర్మించుకుంటే రూ.3లక్షల సహాయాన్ని అంద జేయనుందన్నారు.

గులాబీ జెండా మోసిన కార్యకర్తలకే డబుల్ బెడ్ రూమ్, దళిత బంధు ఇస్తామని నొక్కి చెప్పారు. కార్యకర్తలు ఇకపై క్రియాశీలకంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలతో ఉన్న దూరాన్ని పూడ్చుకోవాలని, తప్పిదాలు ఉంటే సరి దిద్దుకొని ముందుకు సాగాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీల కుటుంబ సభ్యులను పలకరిస్తూపస్త్రం ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలన్నారు. సీఎం కేసీఆర్‌ను, అతని కుటుం బాన్ని అంతం చేయాలని బీజేపీ, కాంగ్రెస్ నేతల కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీ, వైఎస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జిలు లెక్కల విద్యాసాగర్ రెడ్డి, గుంటి కిషన్,దార్ల రమాదేవి, వార్డు కౌన్సిలర్‌లు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని ఎదుర్కోలేకే ప్రధాని మోడీ కుట్ర

నవతెలంగాణ-శాయంపేట



ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి, సింగరేణి, రైల్వే లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ, భారతదేశ సంపదను దోచుపెడుతున్నారని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు విమర్శించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని మోడీ రాహుల్ గాంధీ లోకసభ సభ్యత్వాన్ని రద్దుచేసి, ఎనిమిదేళ్లపాటు అనర్హత వేటు వేసి ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ, అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. ప్రధాని మోడీ చక్రవర్తిల వ్యవహరిస్తూ దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడిపిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వైఖరి దుర్మార్గం అని అన్నారు. కోర్టు అప్పీల్ కు 30 రోజుల గడువు ఇచ్చినప్పటికీ అనర్హత వేటు వేయడమేంటని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో పాద యాత్రలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తిచూపడంతో, ప్రధాని మోడీ జీర్ణించుకోలేకపోయారని అన్నారు. ఏప్రిల్ 16, 2019 న బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ రాహుల్ గాంధీపై కేసు పెట్టారని, ఆ కేసును పరిశీలించిన సూరత్ కోర్టు అతనిపై మొట్టికాయలు వేయడంతో, పూర్ణేష్ సూరత్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో విచారణ కొనసాగనివ్వకుండా, గుజరాత్ హైకోర్టు నుండి స్టే తెచ్చుకున్నారని అన్నారు. ఫిబ్రవరి 7, 2023న రాహుల్ గాంధీ లోకసభలో ఆదాని, మోడీ ల మధ్య సంబంధాన్ని తీవ్రస్వరంతో ప్రశ్నించారని తెలిపారు. ఆ తర్వాతనే పూర్ణేష్ మోడీ తిరిగి రంగ ప్రవేశం చేశారని, ఆగ మేఘాల మీద గుజరాత్ హైకోర్టులోని తన అభ్యర్ధనను ఫిబ్రవరి 16న ఉపసంహరించుకున్నారని, 11 రోజుల్లోనే ఫిబ్రవరి 20న కోర్టులో విచారణలు తిరిగి ప్రారంభమయ్యాయని, 25 రోజుల్లో రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించి రెండేళ్ల జైలు శిక్ష విధించారని పేర్కొన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, దోపిడీని నివారించి ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పనిచేయాలని కోరారు. అనంతరం పెద్దకోడెపాక మత్స్య సొసైటీలో డైరెక్టర్లుగా గెలుపొందిన వారినిశాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, దుబాసి కష్ణమూర్తి, పోతు కష్ణమూర్తి, నిమ్మల రమేష్, తడక కుమారస్వామి, రవీందర్, క్రాంతి, రాజు, ప్రపంచ రెడ్డి, మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

నవతెలంగాణ-పర్వతగిరి



పేదప్రజల సంక్షేమం కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వం కృ షి చేస్తోందని పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర రావు అన్నారు..మండల కేంద్రంలో శనివారం పోషణ్ పక్వాడలో భాగంగా హెల్తీ బేబీ సర్టిఫికెట్స్‌ను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మండల కేంద్రంలో థర్డ్ సెంటర్లో మంజు భార్గవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పోశన్ పక్వాడ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొనీ మాట్లాడారు. అంగన్వాడి కేంద్రం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రీస్కూల్ పిల్లల్ని తప్పనిసరిగా స్కూల్ పంపించాలని చెప్పారు, తరువాత ఆరోగ్యవంతంగా ఎత్తుకు దగ్గర బరువు ఉన్న పిల్లలకి హెల్తీ బేబీ సర్టిఫికెట్స్ అందజే శారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రుక్మిణి, అరుణ, ఆశ కార్యకర్తలు ప్రశాంతి, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, ప్రీస్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

విద్యార్థులలో ప్రతిభను పెంపొందించాలి

స్కూల్ కరస్పాండెంట్ ఫాతిమా, సిస్టర్ అనిత



నవతెలంగాణ-వర్ధన్నపేట

విద్యార్థులలో ప్రతిభను పెంపొందించేలా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని ఫాతిమా స్కూల్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ అనిత సూచించారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఫుస్కోస్ పాఠశాలలో కిడ్స్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిస్టర్ అనిత ఫాతిమా పాల్గొని ఎల్ కే జి, యు కే జి చిన్నారి బాలబాలికలు అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుస్కోస్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ డైసీ, కరస్పాండెంట్ సిస్టర్ మేరీ ఆంటోనీ లతో కలిసి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందించారు. ఈ సందర్భంగా చిన్నారులచే ఏర్పాటు చేసిన సాంస్కృత కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ఆద్యంతం ఎంతో ఉల్లాసంగా జరిగింది. కార్యక్రమంలో బాలబాలికల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల ప్రతిభను చూసి ఎంతో ఆనందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంత జీవనం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంత జీవనమని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ పరిధిలోని పలివెల్పుల గ్రామంలో శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రమణ్యస్వామి దేవస్థాన ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆలయానికి చేరుకున్నఎమ్మెల్యేకు పురోహితులు పూర్ణకుంభంతోస్వాగతం పలికారు. ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు..

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం ఔటర్ రింగ్ రోడ్డు పెగడపల్లి క్రాస్ రోడ్డు వద్ద చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ దయాకర్ కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే.. ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన సాతూరి రాజేందర్ అనే వ్యక్తి పైడిపల్లిలోని తన అత్తగారి ఇంట్లో ఉన్న భార్య పిల్లలను తీసుకువచ్చేందుకు ద్విచక్రవాహనంపై ఔటర్ రింగ్ రోడ్డుపై నుంచి వెళుతున్నాడు. ఈ క్రమంలో ఔటర్ రింగ్ రోడ్డు పెగడపల్లి క్రాసురోడ్డు వద్ద రాజేందర్ ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని వెనకనుంచి డీసీఎం డ్రైవర్ గుగులోతు ప్రభాకర్ అతివేగంగా అజాగ్రత్తగా ఢీకొట్టడంతో రాజేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ముగ్గురు కుమార్తెలున్నారు. భార్య సాతూరి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైఎస్ఆర్‌టీపీ మండల అధ్యక్షులుగా సురేందర్‌గౌడ్

నవతెలంగాణ-సంగెం



తెలంగాణరాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు పార్టీ నిర్మాణంలో భా గంగా పరకాల నియోజకవర్గ ఇన్చార్జి ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ నాయకత్వంలో మండల స్థాయి విస్తత సమా వేశంలో వైయస్సార్ సంగెం మండల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా గుల్లపల్లి సురేందర్ గౌడ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి అభిమానిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా వివిధ హెూదాల్లో పనిచేసిన కార్యకర్తగా ఆ అభిమానంతో షర్మిల నాయకత్వంలో ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షులు నాడెం శాంత కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ రాఘవరెడ్డి ప్రోత్సాహంతోటి ఆముదలపల్లి మల్లేశం గౌడ్ నాయకత్వంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ప్రైవేట్ పాఠశాల దీటుగా పులిగిల్ల పాఠశాల

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని పులిగిల్ల గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ప్రధానోపాధ్యాయులు సంపత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పులిగిల్ల గ్రామ సర్పంచ్ సదానందం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చేతి రాత యందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మెడల్, సర్టిఫికెట్స్ గ్రామ సర్పంచ్ సదానందం గౌడ్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ప్రధాన ఉపాధ్యాయులు సంపత్ రెడ్డి చేతుల మీదుగా ప్రధానం చేశారు.

ఆర్డీఎఫ్‌లో ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

ఆర్డిఎఫ్ రెడ్లవాడ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించి విద్యార్థులకు హల్ టికెట్లు పాఠశాల నిర్వాహకులు అందజేశారు. విద్యార్థులు కష్టపడి చది వి ఉన్నతస్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు కోరారు. సమావేశంలో హెచ్ఎంలు శ్రీనివాసులు, కో-ఆర్డీనేటర్ బాబురావు, ఉపాధ్యాయులు విద్యార్థులకు పరీక్షలపై తగు సూచనలు చేశారు.


పదవ తరగతి పరీక్షలకు అంతా సిద్ధం : ఎంఈఓ

నవతెలంగాణ-నల్లబెల్లి

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇన్చార్జ్ ఎంఈఓ సదువుల సత్యనారాయణ తెలిపారు. సోమవారం నుండి జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలను మండలంలో మూడు కేంద్రాలలో 391 మంది విద్యార్థులు హాజరయ్యే విధంగా మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో 150 మంది విద్యార్థులు, రుద్రగూడెం ఉన్నత పాఠశాలలో 149 మంది విద్యార్థులు, నల్లబెల్లి యుపిఎస్ పాఠశాలలో 92 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్ష నిర్వహించే కేంద్రాలలో విద్యార్థులకు తాగునీటి వసతి, ఫ్యాన్లు మొదలగునవి సమకూర్చినట్లు ఎంఈఓ సత్యనారాయణ పేర్కొన్నారు. విద్యార్థులు సమయపాలన పాటించి పరీక్ష కేంద్రాలకు అర్ధగంట ముందు వచ్చే విధంగా చూసుకోవాలని విద్యార్థులను కోరారు.

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనిల్ కుమార్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని దండేపల్లి గ్రామానికి చెందిన మారుపాక అనిల్ కుమార్ ఎన్నిక. దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ లో మార్చి 31న జరిగినాయి. ఈ మహాసభల్లో మారుపాక అనిల్ కుమార్ ను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన మీద నమ్మకంతో రాష్ట్ర బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర పార్టీకి తనకి ఎన్నికకు సహకరించిన వారందరికీ ఆయన కతజ్ఞతలు తెలియజేశారు. ఆయన ఎంపిక పట్ల సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కర్రె బిక్షపతి, మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, సహాయ కార్యదర్శి వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

డీసీసీబి చైర్మన్ మార్నేనికి ఘన సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చౌటపల్లి, ఏనుగల్లు గ్రామాలలో సొసైటీ గోదాములు, సొసైటీ ఆఫీసు నిర్మాణంలకు టీస్కాబ్ నుండి కోటి 16 లక్షలు నిధులను మంజూరు చేయించిన జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ను శనివారం చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.అనంతరం ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మధుసూదన్ రావు, వడ్లకొండ డైరెక్టర్, మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య, చౌటపల్లి డైరెక్టర్లు గోపాలరావు, ఆగయ్య, ఏనుగల్లు డైరెక్టర్ గంధం దేవేందర్, చింత నెక్కొండ, సోమవారం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు చెల్లించాలి

నవతెలంగాణ-శాయంపేట

కూలీలు వెళ్తున్న ఆటోనుకారు ఢీకొన్న ఘటనలో చికిత్స పొందుతూ ముగ్గురు కూలీలు మరణించారని, మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని బిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మగ్గం సు మన్ శనివారం డిమాండ్ చేశారు. పత్తిపాక గ్రామానికి చెందిన కూలీలు రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి మిరప తోట ఏరడానికి ఆటోలో వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో కూలీలకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. చికిత్స పొందుతూ అదేరోజు ఇద్దరు కూలీలు మరణించగా, మరొక కూలి శుక్రవారం మృతి చెందినట్లు తెలిపారు. మరికొంత మంది పరిస్థితి విషమంగా ఉందని అన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కూలీల మరణించిన కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గాయపడిన కుటుంబాలకు 5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కూలీలు పనులకు వలస వెళ్లకుండా ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.

భారీ శబ్దాలతో పేలి వ్యాపించిన మంటలు



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

ట్రాన్స్‌ఫార్మర్ లో తలెత్తిన సమస్యతో ఒక్కసారిగా భారీ శబ్దాలతో మంటలు అంటుకోవడంతో గిరిజన తండావాసులు ఆందోళన చెందిన సంఘటన మండలంలోని అజ్మీర మంగ్యా తండా శివారు మామిడి తోట తండాలో శనివారం జరిగింది. ట్రాన్స్‌ఫార్మర్ లో అంతర్గత లోపం, ఓవర్ లోడు కారణంగా ఆయిల్ కారడంతో ఒక్కసారిగా మంటలువ్యాపించి ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయినట్లు విద్యుత్ శాఖ నర్సంపేట డీఈ సదానందం తెలిపారు.ఆయిల్ గష్అవుట్, 11కెవి బషింగ్ ఇన్సులేటర్ విరిగిపోయిందని, కండక్టర్ కరిగించడం వల్ల 11కెవి, 01 స్పాన్ ఎల్‌టి లైన్‌కట్ అయిందన్నారు. డిస్ట్రిబ్యూషన్‌లో డిటిఆర్ విఫలమైన ఈ ఘటనలో ఎలాంటి వ్యక్తులకు గాని ఆస్తులగానే నష్టం వాటిల్లలేదన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని, నెక్కొండ ఏఈ చిరంజీవి సంఘటనా స్థలాన్ని సందర్శించి ప్రమాద ఘటన వివరాలను నమోదు చేసుకుని రైతుల నుంచి వివరాలు సేకరించినట్లు చెప్పారు.

కేజీబీవీ విద్యార్థులకు కరాటే బెల్టులు ప్రదానం

నవతెలంగాణ-వేలేరు



కేజీబీవీ వేలేరు కరాటే విద్యార్థులకు ఎల్లో, రెడ్ బెల్ట్స్, సర్టిఫికెట్లను శ్రవంతిఅధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వేలేరు ఎస్సై డి హరిత పాల్గొని ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఆత్మ రక్షణార్థం బాలికలు కరాటేలో శిక్షణ పొందాలన్నారు. బెల్ట్స్ సాదించిన విద్యార్థుల ని అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ సందీప్, ఉపాధ్యాయులు , విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శివాజీపై దాడిని ఖండిస్తూ రాస్తారోకో

నవతెలంగాణ-దామెర




రాష్ట్ర ఆరే సంఘం అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీపై హైదరాబాదులో జరిగిన దాడిని ఖండిస్తూ ఆయన స్వగ్రామమైన మండలం ఊరుకొండలో గ్రామస్తులు జిల్లా రాష్ట్ర ఆరేసంఘం సభ్యులు, ఆరె కులస్తులు రాస్తారోకో చేపట్టారు. ఆయనపై జరిగిన దాడిని ఖండిస్తూ అధిక సంఖ్యలో మహిళలు రోడ్డుపై బైఠాయించడంతో గంటపాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడినది. అందుకు బాధ్యులైన మాజీ ఆగ్రో చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావుపై చర్య తీసుకోవాలని కిషన్ రావు ను బిఆర్ఎస్ పార్టీ నుండి బహిష్కరించాలని నినాదాలు చేస్తూ వారు రాస్తారోకో నిర్వహించారు. అనంతరం పోలీసుల జోక్యంతో వారు విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరే సంఘం అధ్యక్షుడు హింగే శివాజీ , రైతు విభాగం అధ్యక్షుడు మోర్తాల చంద్రరావు ,దామెర మండల అధ్యక్షుడు ఇంగె బాబురావు ,రాష్ట్ర ఆరే సంఘం ఉపాధ్యక్షుడు జెండా రాజేష్ ,నేతాజీ రామేశ్వరం ,సోనాజీ రావు, మహేందర్ ,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శివాజీని పరామర్శించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీని హైదరాబాదులోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.





సర్పంచ్ భర్త పై ఎంపీపీ ఫిర్యాదు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల జీపీ సర్పంచ్ చిట్ల స్వరూప రాణి భర్త చిట్ల భూపాల్ రెడ్డి అసభ్యకరమైన పదజాలంతో దూషించారని ఎంపీపీ చిట్ట జయశ్రీ ఉపేందర్ రెడ్డి భూపాల్ రెడ్డి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంఘటన శనివారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. ఎంపిపి జయశ్రీ మాట్లాడుతూ నెల్లుట్ల గ్రామంలో టిఎస్ రెడ్కో సంస్థ ఎల్ఈడి లైట్ల ఇన్స్టాలేషన్ కార్యక్రమానికి ఆహ్వానించగా అక్కడికి వెళ్లిన నన్ను సర్పంచ్ భర్త అయినా భూపాల్ రెడ్డి నీకు గ్రామంతో సంబంధం లేదు. నీవు మండలంలో చూసుకోవాలి గ్రామం నాది నా గ్రామానికి నేనే బాసు నువ్వు ఎవరు వే అంటూ ఇష్టం వచ్చినట్లు అసభ్యకరమైన పదజాలంతో మహిళ అని చూడకుండా బూతులు తిట్టారని పేర్కొన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజల భాగస్వామ్యంతోనే రాష్ట్ర స్థాయి అవార్డు



నవతెలంగాణ-లింగాలగణపురం

ప్రజల భాగస్వామ్యం గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల అధికారుల సహాయ సహకారాలు తోనే నెల్లుట్ల గ్రామానికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు లభించిందని సర్పంచి చిట్ల స్వరూప రాణి భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ శుక్రవారం రాత్రి అవార్డు తీసుకొని హైదరాబాద్ నుంచి తిరిగి గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. నల్లుట్ల బైపాస్ నుంచి గ్రామపంచాయతీ వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి షీల్డ్,మెమొంటోను వద్దపెట్టి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, ఆప్షన్స్ సభ్యులు, కోలాటం మహిళా బృందాలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తాటిచెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని శివునిపల్లి గ్రామంలోతాటి చెట్లను నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్నె వెంకటమల్లయ్య గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ కృష్ణప్రియకు పిర్యాదు చేశారు. అనంతరం వెంకటమల్లయ్య మాట్లాడుతూ మండలంలోని శివునిపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 62లో కొందరూ వ్యక్తులు, కల్లు పారే తాటి చెట్లను జేసిబి సహాయంతో తొలగించి వేశారని ఆరోపించారు. స్థానిక ఎక్సైజ్ సీఐకు పిర్యాదు చేసిన నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించి చట్టరీత్యా వారిపై చర్యలు చేపట్టి, కల్లుగీతా కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీతా కార్మికులు వంగ శ్రీనివాస్, సురేష్, వేణు, తిరుపతి, నారాయణ, కుమారస్వామి, ఎల్లాగౌడ్, పల్లె అశోక్, మహేందర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

మస్జిదే ఏ నూర్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో శనివారం మస్జి దే ఏనూర్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవాధ్యక్షుడు మహమ్మద్ రసూల్ తెలిపారు. అధ్యక్షుడుగా మహమ్మద్ జాకీర్ హుస్సేన్, ఉపాధ్యక్షులుగా మహ్మద్ జబ్బార్, ప్రధానకార్యదర్శిగా మహ్మద్ ఖలీల్, కార్యదర్శిగా మహ్మద్ షబ్బీర్, కార్యవర్గ సభ్యులుగా మహ్మద్ హుస్సేన్, మహ్మద్ అహ్మద్, మహ్మద్ మౌలానా, మహ్మద్ గోరేమియా, మహ్మద్ రహీం పాషా,మహ్మద్ ఇస్మాయిల్,మహ్మద్ అబ్బాస్,మహ్మద్ అజమతుల్లా,మహ్మద్ గనిమియా,మహ్మద్ జాహీరోద్దీన్,గౌరవ సలహదారులుగా మహ్మద్ యాకుబ్ పాషా,మహ్మద్ మసూద్ అలీ లను ఎన్నుకున్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని కామారెడ్డిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయురాలు ధౌటం నిహారిక చొరవతో సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీనీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు సొసైటీ సంస్థ యొక్క ఉధారతను, టీచర్ నిహారికను కీర్తించడం జరిగింది. విద్యార్థినిలకు పీరియడ్స్ పై అవగాహనను కల్పిస్తూ వారికి ఒక సంవత్సరానికి సరిపడా సానిటరీ పాడ్స్ ఆశ ఫౌండేషన్ విజయ నాదెళ్ల సహకారంతో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్‌జీ, చంద్రకళ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

పరువు చిత్రం ఎంతో సందేశాత్మకం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

పరువు చిత్రం ఎంతో సందేశాత్మకమైనదని ఆ చిత్రం దర్శకుడు, బీఆర్ఎస్ పార్టీ, స్థానిక యూత్ నాయకులు జీడి ప్రసాద్ ఆశాభావం వ్యక్తంచేశారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ జై చైత్రన్ ఫిల్మ్ ఫ్యాక్టరి పతాకంపై నిర్మించబోతున్న పరువు సినిమా ఫస్ట్ లుక్ నిర్మాత, ప్రొడ్యూసర్ కౌన్సిల్ ట్రెజరర్ తుమ్మలపల్లి రామ సత్యనారాయణ విడుదల చేశారు. ఈకార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అనర్హత వేటును నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-గార్ల

బిజెపి ప్రభుత్వం కక్ష్య కట్టి రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు మండిపడ్డారు.రాహుల్ గాంధిపై వేటు వేయడాన్ని నిరసిస్తూ ఎఐసిసి,పిసిసి కమిటీల దశలవారీగా అందోళనల పిలుపులో భాగంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ అధ్వర్యంలో వినతి పత్రం అందించి వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రకు ప్రజల నుండి వస్తున్న విశేష స్పందన చూసి తట్టుకోలేక బిజెపి ప్రభుత్వం ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని ఘాటుగా విమర్శించారు. రామారావు మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీని కొందరు నాయకులు తప్పుడు ఆరోపణలతో పార్టీని అభాసుపాలు చేస్తున్నారని ఇకనైనా తప్పుడు ప్రచారాలు మాని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నేత గాని నాగేశ్వరరావు, బి.సురేష్, బాలు, బావ్ సింగ్, వశ్యా మోహన్, సక్రు, వెంకటేశ్వర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మాణం చేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల కార్యక్రమాల నిర్వహణ కోసం అంబేద్కర్ భవన్ తక్షణమే ఏర్పాటు చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలీట్ బ్యూరో చైర్మన్ ఆశోద భాస్కర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. శనివారం స్థానిక విశ్రాంతి భవనంలో మాల మహానాడు నేతలతో కలిసి ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు జిల్లా కేంద్రం నుంచి వెళ్ళుటకు మార్గ మధ్యలో ఉన్న నెల్లికుదురులో అనువైన ప్రభుత్వ స్థలంలోఅంబేద్కర్ భవన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 125 అడుగుల ఎత్తుతో అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర రాజధానిలో నెలకొల్పడం దేశ చరిత్రలోనే సువర్ణ అధ్యయమన్నారు. అందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి దాసరి యాకయ్య, నేతలు పత్తి దర్గయ్య, గార రామచంద్రు, గార అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా వ్యవసాయ కూలీల గౌరవ అధ్యక్షురాలుగా కావ్య

నవతెలంగాణ-జనగామ

ఈనెల 20, 21 తేదీలలో జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించు మహిళా వ్యవసాయ కూలీల రాష్ట్ర సదస్సు ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షురాలుగా డాక్టర్ కడియం కావ్య ఎన్నికైనట్లు వ్యాకాస జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి వెంకటరాజ్యం తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆ సంఘం జిల్లా స్థాయి సమావేశంలో వెంకట్రాజ్యం ఆధ్వర్యంలో సంఘ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ఆహ్వాన సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షురాలుగాడాక్టర్ కడియం కావ్య, అధ్యక్షురాలుగా దేవరుప్పుల మండల జెడ్‌పిటిసి శ్రీమతి పల్ల భార్గవి, సుందరరామ్ రెడ్డినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఆహ్వాన సంఘంచీఫ్ పాట్రన్స్‌గా బస్వ సావిత్రి మల్లేష్ (ఎంపీపీ దేవరుప్పుల), కేశిరెడ్డి ప్రత్యూష మనోజ్ రెడ్డి (సర్పంచ్, శ్రీపతిపెల్లి) ఎన్నికైనారు. వీరితోపాటు ప్రధాన కార్యదర్శిగా ఏదునూరి వెంకట్రాజం, కార్యదర్శులుగా సింగారపు రమేష్, వెన్నపూస కుమార్ (ఎంపీటీసీ), పోతకనూరి ఉపేందర్, గంగాపురం మహేందర్, సోమసత్యం, వడ్లకొండ సుధాకర్, సాంబరాజు దుర్గాప్రసాద్, పొలాస కిష్టయ్య, కాకర్ల పద్మ, పుల్ల రాజేశ్వరి, మునికొండ రేణుక, పిడుగు సరితలు ఎన్నికయ్యారు.

నమిలిగొండలో పేదల గుడిసెలకు అగ్గి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గుడిసె వాసులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని, పాలకులను మండలంలోని నమిలిగొండ గ్రామంలో పేద దళిత కుటుంబాలు హెచ్చరించారు.గత పాలకుల ప్రభుత్వ హయాంలో నివాసయోగ్యమైన భూ పట్టాలు అందించి, స్థలం చూపించలేదని, నాలుగు నెలల కిందట గుడిసెలు వేసుకున్నారు. ఈక్రమంలో శనివారం రెవెన్యూ అధికారులు, పోలీసులు దౌర్జన్యంగా గుడిసెలను కాల్చి బూడిద చేశారు. ఈ మేరకు గుడిసె వాసులు గాదె ఎల్లమ్మ, ఆశీర్వాదం, రవి, మనోహర్, కౌసల్య, ఉపేంద్ర, బిక్షపతి, సునీల్, కొంరమ్మ , ఇతర గుడిసె వాసులు మాట్లాడుతూ గ్రామంలో ఇండ్లు లేని పేదలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుని నాలుగు నెలలుగా పోరాటం చేస్తుంటే, అక్రమంగా పోలీసుల సాయంతో రెవెన్యూ అధికారులు దౌర్జన్యంగా తొలగించడమే గాకుండా, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమకు పట్టాలిచ్చారు. ఎందుకు స్థలం నేటికీ పెండింగ్‌లో ఉంచారని ప్రశ్నించారు. పేదలు అడ్డుకుని తమకు ఇండ్ల స్థలాలు కేటాయించెంతవరకూ ఊరుకోబోమని హెచ్చరించారు. డబల్ బెడ్ రూంలు ఆశజూపి, తమపై ఇంతటి అన్యాయానికి పాల్పడటం సరైంది కాదన్నారు. తహశీల్దార్ వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశానుసారం గుడిసెలను తొలగించినట్లు తెలపడం గమనార్హం.

మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోనీ కాల్వన్ వెంకటేశ్వర్లు, అయోధ్యపురం గ్రామానికి చెందిన ముత్యం రామచంద్ర మృతి చెందగా వారి కుటుంబాలను కాంగ్రెస్ ముఖ్య నాయకులు పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర గిరిజన ఉపాధ్యక్షులు బెల్లయ్య నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, యూత్ నాయకులు బుడిగె సతీష్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పెరమల్ల గుట్టయ్య, మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు, మాధవపెద్ది అమరేందర్ రెడ్డి , గంట సంజీవరెడ్డి , వేం శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

పోషకాహార వారోత్సవాలు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కంబాలపల్లి, బాల్యతండా గ్రామాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన పోషణ పక్షం పోషక ఆహార పక్షోత్సవాలలో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పాల్గొని గర్భిణీ స్త్రీలకు సీమంతం, అంగన్వాడీ పిల్లలచే అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా బిందు మాట్లాడారు. చిరు ధాన్యాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం ఎంతైనా అవసరం ఉందని గతంలో చిరుధాన్యాలు ఆహారంగా తీసుకున్న మన పెద్దలు ఎక్కువ కాలం జీవించారని వాటిని మనం కూడా ఆచరించి చిరుధాన్యాలు తణధాన్యాలు ఆహారంలో భాగంగా తీసుకుందామని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు కావలసిన మౌళిక సదుపాయాల గురించి తనను సంప్రదించవచ్చు అని వాటిని మంజూరు చేయడానికి చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి సర్పంచ్ వట్టం లక్ష్మణ్ రావు, ఎంపిటిసి మోహన్ జీ, బాల్య తండా సర్పంచ్ బానోత్ లక్ష్మి, ఎంపిటిసి జర్పుల కవిత-శ్రీనివాస్, ఎంపిడివో బి.వి చలపతి రావు, సిడిపిఓ డెబొర, సూపర్వైజర్ సర్దార్ బీ, అంగన్వాడి సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, బాలింత తల్లులు, అంగన్వాడి పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్ : అంగన్ వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ ఫ్లోరెన్స్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ ఆరవ కేంద్రం టీచర్ మునిగాల రాణి అధ్యక్షతన జరిగిన పోషక పక్షం వారోత్సవాల్లో భాగంగా చిరుధాన్యంతో కలిగే ఉపయోగాలు, అంగన్ వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషక పదార్థాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సంధ్యారాణి, అంగన్ వాడీ టీచర్లు మునిగాల రాణి, ఆశా సరస్వతి పాల్గొన్నారు.

పౌష్టికాహారం తోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

గార్ల :పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, డోర్నకల్ సిడిపిఓ ఎల్లమ్మలు అన్నారు. స్థానిక రైతు వేదికలో శనివారం మహిళా శిశు మహోత్సవాలు - పోషణ మాస వారోత్సవాలను గార్లసర్కిల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు పోషక విలువలు కలిగిన వివిధ రకాల వంటకాలను పండ్లు, ఆహార,పిండి పదార్థాలను గర్భిణీలు, బాలింతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు శారద, సంపూర్ణ, గోపమ్మ, ఏఎన్ఎంలు, పద్మ, లలిత, కామేశ్వరి, జోష్న, మాధవి ,సీతా కుమారి, సుకన్య ఆయా సెంటర్ల అంగన్ వాడీ టీచర్లు టి.పద్మ,క్రిష్ణ కుమారి, సరిత, సుజాత, వసంత, నిలాదేవి,శ్రీ లక్ష్మి, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

పోషణ పక్షం సంబరాలు - అన్న ప్రసన్న కార్యక్రమం

తాడ్వాయి : కాటాపూర్ ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్‌లో శనివారం సంబరాలు అంగన్వాడి టీచర్ సరిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పోషణ పక్షంలో భాగంగా అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిరు ధాన్యాల పై అవగాహన కార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ నిర్మల, పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.



పోషకాహారం అందించాలి : వరలక్ష్మి

తొర్రూర్ రూరల్ : పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి వరలక్ష్మి అన్నారు.శనివారం మండలంలోని వెలికట్ట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్త్రీ, శిశు మాసోత్సవం కార్యక్రమం నిర్వహించారు. పోషకాహారం, చిరుధాన్యాల ప్రాధాన్యత పై స్థానికులకు అవగాహన కల్పించారు. సిడిపిఓ హైమావతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ నాగవాణితో కలిసి వరలక్ష్మి మాట్లాడారు.ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారం తప్పనిసరి అని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలని కోరారు. జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు అధిక వేతనాలు ఇస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. స్థానిక వార్డు సభ్యుడు ప్రతి కంఠం దేవేందర్ రాజు చిన్నారుల అక్షరాభ్యాసానికై పలకలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోసాని పుష్పలీల సంతోష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏసీడీపీఓ ఇందిర, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కవిత,మల్లీశ్వరి గౌసియా, సునీత, ఉషారాణి, శోభ, సఖి కౌన్సిలర్ సరస్వతి, అంగన్వాడీ టీచర్లు శ్రీలత,రాజ్యలక్ష్మి,శైలజ,అంగన్వాడి హెల్పర్లు పద్మ, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.









ఎస్ఎస్‌సీ పరీక్షలపై పూర్తి చర్యలు చేపట్టాలి



విద్యార్థుల్లో మనోధైర్యం నింపాలి : మంత్రి సత్యవతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఈ నెలలో జరగనున్న ఎస్ఎస్సి పరీక్షల కొరకు విద్యార్థులు 100కు 100శాతం ఉత్తీర్ణత అయ్యేవిధంగా విద్యార్థుల్లో మనోధైర్యం నింపాలని గిరిజన సంక్షేమశాఖమంత్రి సత్యవతి రాథోడ్ అధికారులకు సూచించారు. ఐటీడీఏ కార్యాలయంలో శనివారం ఐటీడీఏ పీవోతో పాటు ఆయా శాఖల అధికారులతో మంత్రి సత్యవతి రాథోడ్, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ క్రిస్టియనా, గురుకులం సెక్రటరీ రోనాల్డ్ రోస్‌లు ఐటిడిఏ పిఒ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. విద్యార్థులు ఆరోగ్యపరమైన సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వారికి మెరుగైన వైద్యం అందించాలని, సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్లేందుకు విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు ఏర్పాట్లను చేయాలన్నారు. పరీక్ష రాసే విధానాన్ని పరీక్ష కోసం వెంట తీసుకువెళ్లాల్సిన పరికరాలను విద్యార్థులకు వివరించాలన్నారు. పరీక్ష రాసి వచ్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు పది నిమిషాల పాటు చర్చించాలన్నారు. తిరిగి మరుసటి రోజు జరగబోయే పరీక్ష కోసం ఎలా సన్నద్ధం కావాలో తెలపాలన్నారు. పరీక్షా కేంద్రాలు పాఠశాల నుండి దూరంగా ఉన్నట్లయితే ఆర్టీసీ బస్సులను అనుసరించాలన్నారు. లేదా ప్రత్యేకంగా ప్రైవేట్ వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కోసం బయలుదేరె ఎస్ఎస్సి విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి గంట ముందు అల్పాహారం అందించాలన్నారు. విద్యార్థులు అన్ని పరీక్షలు రాసే విధంగా ప్రిన్సిపాల్‌లు, హెడ్మాస్టర్లు బాధ్యత వహించాలన్నారు. మాల్ ప్రాక్టీస్కు ప్రోత్సహిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు.



ఏజెన్సీలో కేంద్రాలను పరిశీలించిన అధికారులు

గూడూరు/కొత్తగూడ : గూడూరు కొత్తగూడ గంగారం మండలాలలోని వివిధ పాఠశాలల్లో పదవతరగతి పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లు చేశారు గూడూరు, కొత్తగూడ, గంగారం మండలంలో 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి అన్ని పాఠశాలల విద్యార్థులు గూడూరు నుండి 506, కొత్తగూడ 248, గంగారం 93 మంది విద్యార్థులు విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.గూడూరు మండలంలో 14 పాఠశాలల నుండి బాలికలు 252, బాలురు 254 మొత్తం 506 మంది మంది, కొత్తగూడ మండలం నుండి 9 పాఠశాలల నుండి 72 బాలురు,176 బాలికలు, గంగారం మండలం 4పాఠశాల నుండి 14 మంది బాలురు 79 మంది బాలికలు పరీక్షలకు హాజరుకానున్నారు. గూడూరులో జడ్పిపిఎస్ బాలుర, జెడ్పిపిఎస్ బాలికల, జెడ్పిపిఎస్ అయోధ్యపురం, కొత్తగూడ మండల కేంద్రంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, టీఎస్ డబ్ల్యూఆర్ఈఎస్ గాంధీనగర్ పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను శనివారం కొత్తగూడ గంగారం గూడూరు మండలాల విద్యాశాఖ అధికారిడి శ్రీదేవి సందర్శించారు. అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా మౌలిక వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ గౌష్ ఆలం

ములుగు : ఈ నెల 3 నుండి 13 వరకు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు 10 వ తరగతి పరీక్షలు జరుగనున్న దృష్ట్యా జిల్లాలో 10 వ తరగతి పరీక్షలు జరిగే 21 పరీక్ష కేంద్రాల దగ్గర పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాటుచేయడంతో పాటు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలిపారు. శనివారం 21 పరీక్షా కేంద్రాలలో 3170 మంది విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నరని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు వ్రాయాలని ఎవరూ కుడా వత్తిడికి గురి కావద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర 144 సెక్షన్ విధించబడును, పరీక్షా కేంద్రాల దగ్గర అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయబడుననీ, పరీక్షా కేంద్రంలో ఏమైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు డయాల్ 100 గానీ లేక పోలీసులకు గానీ ఫిర్యాదు చేయాలని తెలిపారు.



విద్యార్థులకు ఇబ్బందులు కలగ కూడదు

మహబూబాబాద్: 10వ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల సౌకర్యాలు పై స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ10వ తరగతి పరీక్షలు వ్రాసే దూర ప్రాంతాల నుండి వచ్చే. విద్యార్థులకు తప్పని సరిగా ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో స్థానికంగా ఉన్న వసతి గృహాల్లో ఉచిత వసతితో పాటు భోజన సౌకర్యం కల్పించాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణించే విద్యార్థులకు ఓఆర్ఎస్ ద్రావణం ఒక గ్లాసు త్రాగించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, విద్యాశాఖ అధికారి రామారావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య, బిసి వెల్ఫేర్ అధికారి స్వామి, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ ఆర్‌సిఓ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ లకావత్ రాజేష్ కుమార్

మంగపేట : పదోతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్ కుమార్ తెలిపారు. శనివారం ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని 12 ప్రభుత్వ, ప్రైవేటు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 404 మంది విద్యార్థుల కోసం మూడు పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. కమలాపురం, మంగపేట, రాజుపేట జడ్పీహెచ్ఎస్ సెంటర్లలోమంగపేట సెంటర్‌లో ఛీఫ్ సూపరింటెండెంట్ పి.మేనక, డిపార్ట్ మెంట్ ఆఫీసర్ కే.శ్రీనివాస్ లతో పాటు 9 మంది ఇన్విజిలేటర్స్, కమలాపురం సెటర్లో ఛీఫ్ సూపరింటెండెంట్ జి.రాయప్ప, డిపార్ట్మెంట్ ఆఫీసర్ కె.చెంచయ్య, 10మంది ఇన్విజిలేటర్స్, రాజుపేట సెంటర్లో ఛీఫ్ సూపరింటెండెంట్ కే.రవి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ పి.సమ్మయ్య, 8మంది ఇన్విజిలేటర్స్‌లను నియమించినట్లు తెలిపారు. విద్యార్థులు గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు.

పరీక్ష ఇన్విజిలేటర్లకు శిక్షణ

తాడ్వాయి : మేడారం ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల (ఇంగ్లీష్ మీడియం) పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్‌లకు శనివారం మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ రేగా కాంతారావు ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సూపర్డెంట్ రేగా కాంతారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాన పరిస్థితులలో పరీక్షకు కూర్చునేలా చూడాలని, ఇన్విజిలేటర్ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎగ్జామ్స్ సెంటర్‌కు విద్యార్థులు 8:30 వరకు కరెక్ట్ టైంకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇన్విజిలేటర్ ఐడెంటి కార్డు తప్పక ధరించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు రూము వసతి బెంచీలు మంచినీటి సౌకర్యం మంచి సౌకర్యాలు ఉండే విధంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డిపార్టెంటల్ ఆఫీసర్ (డివో) సక్రు నాయక్, ఉపాధ్యాయులు తేజ, రమణ, సరస్వతి, సమ్మయ్య, సురేందర్, పున్నం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు

ములుగు పట్టణ కేంద్రానికి చెందిన చదువు భాస్కర్ రెడ్డి దశదినకర్మకు, మాధవరావుపల్లి గ్రామానికి చెందిన గందే రాజు తల్లీ లక్ష్మి ఇటీవలే మరణించగా వారి కుటుంబాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క శనివారం పరామర్శించారు. అదే విధంగా రాయిని గూడెం గ్రామానికి చెందిన తవిటి సాంబయ్య కుటుంబాన్ని జగ్గన్నగూడెం గ్రామానికి మెస్సీ లక్ష్మయ్య దశదినకర్మకు హాజరై వారి కుటుంబానికి ఆర్థిక సాయం సీతక్క అందించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ్ వాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా,ఎండీ అఫ్సర్ పాషా,వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి,బండి శ్రీనివాస్, జడ్పీటీసీనామ కరం చంద్ గాంధీ,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి,సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,సర్పంచ్ ఎండీ అహ్మద్ పాషా, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, నల్లెల భరత్ కుమార్‌మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జు, ఎంపీటీసీ ఈక కృష్ణ,దేవేందర్ రావు,సర్పంచ్ దనసరి రవి, సుధాకర్,బుతుకురి రవి తుపాకుల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని రమణక్కపేటకు చెందిన రావుల బతకయ్య (70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబాన్ని శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్, ట్రస్ట్ సభ్యులు పరామర్శించి కుటుంబానికి అండగా దశదిన కర్మలకై ఆర్థిక సహాయంగా నగదు అందజేశారు. ఈ సందర్భంగా నాగ రమేష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాడిశ నవీన్, బాడిశ ఆదినారాయణ, ఇందారపు రమేష్, బోడ ప్రవీణ్, కర్రీ వెంకట్(డీజే), కనుకుంట్ల నాగరాజు, మంచాల నాగేంద్ర కుమార్, మునిగెల మహేష్, గుమ్మల వీరస్వామి, ఇప్ప సమ్మయ్య, రావుల కేశవరావు, నిట్ట రవి, మెహరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంపై ముందస్తు సమావేశం

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని ఈ నెల 4వ తేదీన నిర్వహించానున్న ఆత్మీయ సమ్మేళనం పై ముందస్తు కార్యాచరణ సమావేశం చిన్నమాడూర్, కామారెడ్డిగూడెం, గొల్లపల్లి గ్రామల ఇంచార్జ్ పల్లా సుందర్ రాంరెడ్డి పర్యవేక్షణలో క్రియాశీల కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి గ్రామాల అధ్యక్షప్రధాన కార్యదర్శి లు ముఖ్యనాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి ప్రణాళిక రూపొందించాలి

నవతెలంగాణ-ములుగు

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని ములుగు జడ్పీ బజే నాగజ్యోతి అన్నారు. శనివారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో 1,2,3,4,5,6,7 స్థాయి సంఘం సమావేశాలు జరిగాయి.ఈ సమావేశాలకు జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి అధ్యక్షతన వహించారు.ఈసమావేశాలలో జడ్పీటిసిలు, వాజేడు జడ్పీటిసి పాయం రమణ, వెంకటాపూర్ జడ్పీటిసి రుద్రమదేవి, ములుగు జడ్పీటిసి భవాని, కన్నాయిగూడెం జడ్పీటిసి కరంచంద్ గాంధీ, జడ్పీ ఆకోఆప్షన్ సభ్యులు వలీయాబి, రియాజ్ మిర్జాలు హాజరయ్యారు. ఈ సమావేశాలకు జిల్లా పంచాయితీ శాఖ అధికారి వెంకయ్య, గనుల శాఖ నుండి రామాచారి జిల్లా వైద్య వభాగం నుండి డాక్టర్ అల్లెం అప్పయ్య, జిల్లా కోఆపరేటీవ్ అధికారి సర్దార్ సింగ్, డిఆర్‌డిఏ జిల్లా అధికారి నాగ పద్మజ, జిల్లా పశి సంవర్ధక అధికారి విజయ భాస్కర్‌లు తమ శాఖలకు సబంధించిన ప్రగతి నివేదికల గురించి తెలుపగా ఆ శాఖలకు సంబంధించి కులం కుషంగా చర్చించారు. ఈ మేరకు నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాలోని మల్లంపల్లి గ్రామ పంచాయితికి ఉత్తమ పంచాయితిగా పురస్కారం రావడంతో జిల్లా పంచాయితి అధికారి వెంకయ్యను ప్రశంసించారు. జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న పెరికకోళ్ల పెంపకం గురించి చర్చిస్తూ రైతు కుటుంబాలకు అది అదనపు ఆదాయ వనరులని ఈ పథకాన్ని విస్తృతంగా ప్రచారం చేసి వీలైనంత వరకు రైతులందరికి పథకం చేర వేసేలా చూడాలన్నారు. రాబోవు రోజులలో ములుగు జిల్లాలో అందించనున్న గొర్రెల పంపిణీ పథకం కోసం గతంలో ఏర్పాటు చేసిన లబ్ధిదారుల ఎంపిక తదితర విషయాలపై చర్చించారు. ములుగు జిల్లాలో జరుగుతున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఇఓ ప్రసూన రాణి, డిప్యూటి సిఇఓ రమాదేవి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం : గుడిపూడి

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చొరవతో మరిపెడ పట్టణాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. శనివారం ఆయన మరిపెడ పట్టణంలోని 4వ వార్డులో పలు సీసీ రోడ్ల పనులను, కాంట్రాక్టర్ నారెడ్డి చందురెడ్డి కొత్తగా కొనుగోలు చేసిన సిమెంట్ మిక్సర్ యంత్రాన్ని ప్రారంభించారు. పది మంది చేసే పని ఒక యంత్రం చేస్తుందని, నూతన యంత్రాలతో అభివృద్ధి త్వరగా జరుగుతుందన్నారు. ప్రజలకు సౌకర్యాలను కల్పించేందుకు బిఆరెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. కొత్తగా ఏర్పడిన మరిపెడ పట్టణంలో త్వరలో అన్ని వార్డుల్లో సిసిలు, డ్రైనేజీ పనులు శరవేగంగా జరుగుతాయన్నారు. వర్ష కాలంలో పట్టణ వాసులకు బురద రహిత రోడ్లను అందుబాటులోకి తేవటమే ధ్యేయంగా ఎమ్మెల్యే అధికార యంత్రంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో పట్టణ రూపురేఖలు మార్చి ఆహ్లాదభరితమైన, అన్ని వసతులతో కూడిన సుందరమైన మరిపెడ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సింధూర రవి నాయక్, బిఆరెస్ నాయకులు కుడితి మహేందర్ రెడ్డి, మరిపెడ మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, పానుగోతు వెంకన్న, మచ్చర్ల భద్రయ్య, మాజీ ఎంపీటీసీ కెలోత్ వస్రం, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లతీఫ్, వెంకటేశ్వర్లు,హుస్సేన్, కరీం, చారి పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి: సర్పంచ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

గిరిజన విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ అన్నారు. శనివారం కేసంద్రం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 80 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడు , పెన్నులు, జామెట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజన బిడ్డల అవసరాలు తీర్చేందుకు దాతలు చొరవ చూపాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ రాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వైయస్సార్ తెలంగాణ పార్టీలో చేరిక

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం సాల్వాపూర్ గ్రామంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇందుర్తి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మహిళలు భారీగా పార్టీలో చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు, మహిళలు వైయస్సార్ పాలనను కోరుకుంటున్నారని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలమ్మ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సాల్వాపూర్ గ్రామంలో సుమారు 60 మంది మహిళలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని, రాష్ట్ర పరిపాలనకు స్వస్తి పలకాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనగామ యూత్ నాయకులు శివ, రాజు గౌడ్, కొమరవెల్లి మండల అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్ ప్రమీల, గౌరవ్వ, కవ్య, పోచవ్వ,మైసవ్వ ,లావణ్య ,స్వరూప, రాధిక, ఓరవ్వ ,చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని చాగల్లు గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పొన్న సాయిలు, ఉపాధ్యక్షులుగా అన్నెపు సమ్మయ్య, కార్యదర్శిగా చేపూరి సురేష్, సహాయ కార్యదర్శిగా మడికంటి వెంకటేష్, కోశాధికారిగా బాస్కుల దయాకర్, కార్యవర్గ సభ్యులుగా అన్నెపు ప్రవీణ్, బూర్ల సాయి, యాట పెద్ద యాదగిరి, చేపూరి అశోక్, శెట్టే నాగరాజు, వేల్ల శ్రీకాంత్ తదితరులు నియమితులయ్యారు. ఈమేరకు అధ్యక్షులు సాయిలు విలేకరులతో మాట్లాడుతూ తన ఎన్నికతో మరింత బాధ్యత పెరిగిందని, సహకరించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు ప్రమాద భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భవనరంగ నిర్మాణ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని సన్మానించిన సర్పంచ్ రాజామణి రమేష్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని అమీనాపురం గ్రామ దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారంలో భాగంగా జిల్లా స్థాయిలో పచ్చదనం పారిశుద్ధ్యం విభాగంలో అమినాపురం గ్రామపంచాయతీ రెండవ స్థానం రావడానికి సహకరించిన గ్రామపంచాయతీ సిబ్బందిని పాలకవర్గం సభ్యులందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటూ... అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ...

గ్రామంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే గండ్ర, జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి

కొప్పులలో మన ఊరు మన రమణన్న కార్యక్రమానికి శ్రీకారం





నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి మన ఊరు మన రమణన్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి గ్రామంలో పల్లెనిద్ర చేశారు. శనివారం ఉదయం గండ్ర దంపతులు మూడు గంటల పాటు గ్రామంలో విస్తతంగా పర్యటించారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, అభివద్ధి పనులను పర్యవేక్షిస్తూ ముందుకు సాగారు. గ్రామంలో కనిపించిన ప్రతి ఒక్కరిని పలకరిస్తూ అమ్మ బాగున్నావా, సమయానికి నీళ్ల వస్తున్నాయా, మీ ఇంటి ముందు రోడ్డు వేశారా? చేన్లకడికి పోయే దారి కూడా వేశారా, గ్రామంలో అన్ని సౌలతలు ఉన్నాయా అని పలకరిస్తూ ముందుకు సాగారు. రైతులను పలకరించి 24 గంటల కరెంటు వస్తుందా, రైతుబంధు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందా, రైతు బీమా చనిపోయిన రైతులకు వర్తించిందా అని అడిగి తెలుసుకున్నారు. ట్రాక్టర్లు వ్యవసాయ పనులకు వెళ్తున్న కూలీలతో మాట్లాడి మహిళా సమైక్య భవనాలు నిర్మిస్తున్నామని, ఇటీవల మహిళా దినోత్సవం సందర్భంగా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరి చేసిందని, గ్రామంలో ఒంటరి మహిళలకు, వితంతువులకు పెన్షన్లు అందిస్తున్నామని తెలియజేశారు. ఎస్సీ, మున్నూరు కాపు, యాదవ సంఘం, పద్మశాలి సంఘాలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని, ఆయా కులస్తులకు హామీలు ఇచ్చారు. జడ్పీ చైర్ పర్సన్ జ్యోతి మగ్గం నడిపి మహిళ కూలీలకు ఉత్తేజాన్ని ఇచ్చారు. ఎస్సీ కాలనీ లోని ఇండ్లకు దగ్గరగా ఉన్న హై వోల్టేజ్ విద్యుత్ స్తంభాలను ప్రక్కకు వేయాలని, నూతనంగా నిర్మిస్తున్న వంతెన వద్ద గల హై వోల్టేజ్ స్తంభాలను, ట్రాన్స్ఫార్మర్ను అక్కడి నుండి తొలగించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ నీటిని ప్రతిరోజు సరఫరా చేయాలని ఆవేశించారు. కొప్పుల నుండి సూర్య నాయక్ తండ వరకు రెండు కోట్ల 62 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక నాయకులతో చర్చించి గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అతి త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామానికి చెందిన పల్లె బుచ్చిరెడ్డి, గోలి జైపాల్ రెడ్డి, పుట్టా రమేష్, తడుక రాజయ్య అనారోగ్యాలతో బాధపడుతుండగా వారిని సందర్శించి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామశకి లతా లక్ష్మారెడ్డి, సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సామల మధుసూదన్, నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే సంక్షేమ పాలన సాధ్యం : అరూరి





నవతెలంగాణ-వర్ధన్నపేట

బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ నాయకత్వంలో 9 ఏండ్ల కాలంలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషిచేయాలని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డులోని కల్యాణ లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించిన వర్ధన్నపేట మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన ఎనిమిది సంవత్సరాలలో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టనీ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివద్ధి ప్రతీ గ్రామంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిలోను కనిపిస్తున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అజేయ విజయాన్ని సొంతం చేసుకొని మూడోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటాన్ని ఏ శక్తి ఆపలేదని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రజల మధ్యలో చర్చకు తీసుకురావాలని అలాగే సీబీఐ, ఈడీ, ఐటీలను కేంద్రం తన స్వార్థరాజకీయాల కోసం ఎలా వాడుకుంటున్నదో ప్రజలకు వివరించాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం అని, పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్పారావు, జెడ్పిటిసి మార్గం బిక్షపతి, పిఎసిఎస్ రాజేష్ కన్నా, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామి రాయుడు, ఆత్మ కమిటీ చైర్మన్ గుజగోపాలరావు, పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

టిఎన్జీవోస్ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయాలి

సుబేదారి : టీ ఎన్ జీ ఓస్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అద్వేయంలో కలెక్టరేట్ లోని ఎన్జీవోస్ భవన్ లో జరిగింది.ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఈనెల 3న ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియంలో సాయంత్రం మూడు గంటలకు జరిగే టీ ఎన్ జీ ఓస్ స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం విజయవంతం చేయుటకు అందరూ కృషి చేయాలని కోరారు. సమావేశంలో డైరీ ఆవిష్కరణ కూడా జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం, యూనిట్ల కార్యవర్గం, డిపార్ట్మెంట్ ఫోరం ల కార్యవర్గం బాధ్యులు ,జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య,అసోసియేట్ అధ్యక్షులు పూల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు శనిగారపు శ్యామ్ సుందర్,కార్యదర్శి భూక్యా రాము నాయక్, మోయిజ్, రాజ్యలక్ష్మి,సురేష్,శ్రీనివాస్,పావని,రాజ్యలక్ష్మి, మేరీ జయంతి, సరస్వతి, శ్రీలత, యమునాపాల్గొన్నారు.

కులం పేరుతో దూషిస్తూ మహిళపై దాడి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

2005 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్న ఓ జంటను సభ్య సమాజం తల దించుకునేలా రక్తసంబంధికులే కులం తక్కువ వారంటూ వెలిస్తున్నారని పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కిన సంఘటన హనుమకొండ యాదవనగర్‌లో చోటు చేసుకుంది. ప్రేమ వివాహం చేసుకున్నందుకు గత 18 సంవత్సరాలుగా తన సొంత కుటుంబ సభ్యులే వేధిస్తున్నారని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. హనుమకొండ యాదవ నగర్ లో నివాసం ఉంటున్న సైదిపల్లి రేణుక కోటేశ్వర్ దంపతులు పెద్దలను ఎదిరించి 2005 లో పోలీసుల సమక్షంలో ప్రేమ వివాహం చేసుకున్నారు. కోటేశ్వర్ యాదవ సామాజిక వర్గానికి చెందిన వాడు కాగా రేణుక దళిత సామాజిక వర్గానికి చెందినవారు. దానితో తమ పెద్దలు 18 సంవత్సరా లుగా తమను కులం లోకి రాకుండా వెలివేస్తూ శుభ కార్యాలకు పిలవకుండా కులం తక్కువ దాన్ని చేసుకున్నావు అంటూ పదే పదే దూషిస్తు న్నారని రేణుక కోటేశ్వర్ దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కోటీశ్వర రావు అన్న, అన్న కొడుకు, వదిన అందరూ తన ఇంటి పైకి వచ్చి కులం పేరుతో దూషిస్తూ తమపై దాడి చేశారని రేణుక కోటేశ్వర్ దంపతులు కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. 18 సంవత్స రాలుగా వేధింపులకు గురిచే స్తున్న వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు పోలీసులను వేడుకుంటున్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : జెడ్పీటీసీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని జెడ్పీటీసీ రేణికుంట్ల సునిత ప్రసాద్ అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుదాన్యాలు సంవత్సరం ఐదవ పోషణపక్షం అనే కార్యక్రమాన్ని డిడబ్ల్యుఒ సబిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ కేతపాక సునితరాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి జెడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ, కార్పోరేటర్లు గురుమూర్తి శివకుమార్, గుగులోతు దివ్యరాణి రాజునాయక్, జక్కుల రజితవెంకటేశ్వర్లు యాదవ్, ఐసీడీఎస్ సీడీపీఓ స్వరూప, సుమలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు స్వరూప, ప్రసూన, కల్పన, అనిత, పోషన్ అభియాన్ తేజశ్రీ అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, అశావర్కర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో పరిపూర్ణ ఆరోగ్యం

శాయంపేట : చిరుధాన్యాలతోనే పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ అబ్బు ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణపక్షంను పురస్కరించుకొని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సిస్టర్ రోజ్ లిన్, అంగన్వాడి టీచర్లు, బాలింతలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ విధానం నుండి మినహాయింపు ఇవ్వాలి : సీఐటీయూ



నవతెలంగాణ-వరంగల్

మహానగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఔట్సోర్సింగ్ కార్మికులు పండుగ రోజులలో రెండుసార్లు బయోమెట్రిక్ వేసే విధంగా అనుమతి ఇవ్వాలని తెలంగాణ మున్సిపల్ వర్కింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో అడిషనల్ కమిషనర్ కు యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటి నాయకులు సింగారపు బాబు మాట్లాడుతూ మహానగర పాలక సంస్థలో 3500 మంది కార్మికులు ఔట్సోర్సింగ్ విధానంలో విధులు నిర్వర్తిస్తున్నారు వీరంతా ప్రతిరోజు మూడుసార్లు బయోమెట్రిక్ అటెండెన్స్ వేస్తున్నారు. పండుగ రోజులలో రెండుసార్లు బయోమెట్రిక్ వేసే విధంగా అనుమతి ఇవ్వాలని కోరారు. రెండుసార్లు వేస్తే ఫుల్ అటెండెన్స్ గా పరిగణించాలని కంప్యూటర్ సెక్షన్ వారికి ఆదేశించాలని కోరారు ఎనిమిది జాతీయ పండుగల రోజులు కార్మికులతో పనులు చేయించుచున్నారు కానీ 8 జాతీయ సెలవులను కార్మికులకు ఇప్పటి వరకు అమలు చేయడం లేదు ఇకనుండి అయినా 8 జాతీయ సెలవుల మరుసటి రోజు సెలవు తీసుకునే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం గత నెలలుగా ఈపీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు సంబంధిత డిపార్ట్మెంట్లో సక్రమంగా జమ కావడం లేదు దాదాపు మూడు నెలల బకాయిలు ఉంటున్నాయి కావున ప్రతినెల జమ చేసే విధంగా చూడాలని కోరుతున్నాము. లేకుంటే ఎవరైనా కార్మికులకు వైద్య సదుపాయం అందక చనిపోతే క్లైమ్ చేసుకునేందుకు ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉన్నదనీ అన్నారు. మహిళా కార్మికులు యూనిఫామ్, చీపురులు ఇవ్వాలని తెలియజేస్తున్నామని, కరోనా కిట్ గ్లౌసులు, మాస్కులు, శానిటైజర్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్ను ప్రకాష్, మంద దయాకర్, నాగెల్లి కుమారస్వామి, అనిల్, సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలను కాపాడుకోవడం అందరి బాధ్యత

నవతెలంగాణ-నల్లబెల్లి

ప్రభుత్వ వసతి గహాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సిహెచ్ రవీందర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని బీసీ వసతి గహంలో స్థానిక వార్డెన్ భాస్కర్ అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం శనివారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిసి వెల్ఫేర్ జిల్లా అధికారి పాల్గొని మాట్లాడుతూ బీసీ వెల్ఫేర్ వసతి గహాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి పై ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదువుకోవాలని, ప్రభుత్వం కల్పించే వసతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ హాస్టల్లో పదో తరగతి చదివే విద్యార్థులు రాబోయే పరీక్షలలో 10 బై 10 జిపిఏ సాధించాలని కోరారు. పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు వసతి గహ సిబ్బంది సాంబమూర్తి ఫ్యాడులను, కంపాస్ బాక్సులను, పెన్నులను, మెమొంటోలను అందజేయగా వాటిని జిల్లా అధికారి చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం హాస్టల్ లో ఉండే పదవ తరగతి విద్యార్థులు హాస్టల్ సిబ్బందికి శాలువాతో సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, హెచ్ డబ్ల్యు ఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి వీరన్న, హెచ్ డబ్ల్యు ఓ అర్జున్, సామాజిక వేత బట్టు సాంబయ్య, దామ సాంబయ్య, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

8వ డివిజన్‌లో కాంగ్రెస్ జోడో యాత్ర

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ రోజు హన్మకొండ జిల్లాలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 8వ డివిజన్ లో హాత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి డివిజన్ లో ఉన్నతువంటి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారికీ భరోసా ఇస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల చార్జ్ షీట్ ను, మరియు రాహుల్ గాంధీ గారి సందేశాన్ని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాల రూపంలో చేర వేయడం జరిగింది. సీజనల్ ఫ్రూట్స్ లాగా కొందరు నాయకులు పాదయాత్రల పేరుతో డివిజన్ కి వస్తున్నారు. ప్రజలు గమనించాలి.

సమస్యల వలయంగా కుమార్ పల్లి మార్కెట్ రోడ్డు

కుమార్ పల్లి మార్కెట్ లో ఆరు నెలలు దాటుతున్న ఇంకా పూర్తి కాని డ్రైనేజ్ పనులు. గుంతలమయిన రోడ్లు, అస్తవ్యస్తంగా కుమార్ పల్లి మార్కెట్ రోడ్ ప్రజలు ఓట్లు వేసి మిమ్ములను ప్రజా ప్రతినిధులను చేస్తే మీకు ప్రజల గోసలు తెలువడం లేదా ఎన్నికలు వస్తేనే మీకు ప్రజలు గుర్తుకు వస్తారు, ప్రజల బాగోగులు గుర్తుకు వస్తాయి. అభివద్ధి గుర్తుకు వస్తుంది.స్థానిక కార్పొరేటర్, ఎంఎల్ఏ మార్కెట్లో ఉన్న సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, ఏ రోజు కూడా మార్కెట్లో ఉన్నటువంటి రోడ్లు సైడ్ డ్రైనేజ్ ల గురించి ఏనాడు పట్టించుకోవడం లేదని స్థానికులు తెలుపడం జరిగింది.ఇప్పటి వరకు కూడా ఎమ్మెల్యే మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు కార్పో రేటర్ కూడా ఇక్కడకు వచ్చిన దాఖాలాలు లేవు, వారిని పట్టించుకున్న పాపాన పోలేదు.ఇక్కడ ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి వైఫల్యం స్పష్టంగా కన్పిస్తున్నది. ప్రణాలికలు లేకుండా పనులు మొదలు పెట్టి అసంపూర్ణంగా వదిలి వేయడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తక్కలపల్లి మనోహర్, బిన్ని లక్ష్మణ్, డాన్ శ్యాం,కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, మహిళా కాంగ్రెస్ చైర్మన్ బంక సరళ సంపత్ యాదవ్, జిల్లా ఎస్.సి. డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పి. రామకష్ణ, డివిజన్ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.